సమావేశము - II
వాల్యూము - III
నెం. 5

వెల : రూ. 7-50
19 నవంబరు, 2014
బుధవారము,
(శక సం. 1936,
కార్తీకం - 28)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము ... 01
2. సభా కార్యక్రమము (కొనసాగింపు) ... 02
3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు (అనుబంధం-1) ... 02
4. వాయిదా తీర్మానాల అనుమతి గురించి ... 05
5. ప్రభుత్వ బిల్లు : ... 05

   2014, తెలంగాణ ఆగంతుక నిధి బిల్లు (ప్రతిపాదించబడినది)
6. 2014-2015 సం.పు ఆదాయ - వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు ... 06
7. కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధము-2) ... 06
8. సభా కార్యక్రమము ... 11
9. ఆసరా పింఛన్ల పథకంపై - ముఖ్యమంత్రిగారి వివరణ ... 11
10. 344వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము ... 12

    ఎ.ఎం.ఆర్. ప్రాజెక్ట్ - ఎస్.ఎల్.బిసి. పనులను త్వరగా పూర్తి చేసే ఆవశ్యకత గురించి
11. ప్రకటన : ... 23

    హైదరాబాద్‌లోని కె. బి. ఆర్. పార్కు వద్ద జరిగిన ఫైరింగ్ ఘటనపై ముఖ్యమంత్రిగారి ప్రకటన
12. 2014-2015 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలపై చర్చ ... 23

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ  ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్.  రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి  ఎ. చంద్రభాగ<br>శ్రీమతి  వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## [రెండవ సమావేశము - పదకొండవ రోజు]

బుధవారము, నవంబరు 19, 2014

[సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది]

[గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు]

### సభా కార్యక్రమము

MR. SPEAKER: Please resume your seats.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల): అధ్యక్షా, పూటకు పది మంది చనిపోతున్నారు. నిన్నటి వరకు రైతు ఆత్మహత్యలు, ఈ రోజు పెన్షన్ రాక చాలామంది ప్రాణాలు పోతున్నాయి.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ అవర్ కానివ్వండి.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు.)

శ్రీ జి. జగదీశ్ రెడ్డి (విద్యాశాఖ మంత్రి): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష సభ్యులకు చర్చ చేయడం ఇష్టం లేదు.

శ్రీ టి. హరీష్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు గొడవ చేయడానికే వస్తారా? సీనియర్ శాసనసభ్యులు, మంత్రులుగా పని చేసిన వారు పోడియం వద్దకు వస్తారా? డిప్యూటీ స్పీకర్‌గా పని చేసిన వ్యక్తి పోడియం వద్దకు రావచ్చా? వారికి సభా, సాంప్రదాయాలు తెలియవా? కాంగ్రెస్ పార్టీకి శ్రద్ధ లేనట్టుగా ఉంది. నిన్న, మొన్న సభా సమయాన్ని వృధా చేశారు. ఈ రోజు కూడా పోడియం వద్దకు వచ్చి ఇలా చేయడం దురదృష్టకరం. కాంగ్రెస్ పార్టీకి చర్చ జరగడం ఇష్టం లేదు. కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభను అడ్డుకోవడానికే సభకు వచ్చినట్లు కనపడుతుంది. ప్రజలు గమనిస్తున్నారు. మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. చర్చ ఉందని తెలిసి, తెలియనట్టు నటిస్తే ఎలా? నిన్న బిజెపి సభ్యులు ప్రస్తావించారు. క్రెడిట్ వారికే వస్తుందనేమో, కాంగ్రెస్ సభ్యులు కూడా పాలు పంచుకోవాలని తప్పు ఇంకొకటి కాదు. కాంగ్రెస్ పార్టీకి చర్చ చేయడంలో నిజాయితీ లేదు. మైకు ఇస్తాము మాట్లాడండి అంటే మేము అడ్డుకోవడానికే వచ్చామంటే ఎలా?

(అప్పటికే పోడియం వద్దనున్న కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభకు అంతరాయం కలిగించసాగారు.)

MR. SPEAKER: I am sorry. I request the Hon'ble Members to resume their seats. Please go back to your seats. I do not allow like this. Please resume your seats.

శ్రీ టి. హరీష్‌రావు: మైకు ఇస్తాము మాట్లాడండి. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉందని అంటే సహకరించకపోతే ఎలా? ఇది చాలా దురదృష్టం. చర్చ జరిగితే వారి బండారం బయట పడుతుందని, ఈ ప్రభుత్వం చేసే పనులు ప్రజలకు తెలుస్తాయని, వారు చర్చ చేయడానికి సహకరించడం లేదు. మాకు మాట్లాడడం ఇష్టం లేదు అనే విధంగా వ్యవహరించడం ఏమీ బాగాలేదు. మంత్రులుగా పని చేసిన వారు ఈ రకంగా పోడియం వద్దకు వస్తే ఎలా? జీవన్‌రెడ్డిగారు క్వశ్చన్ అవర్ తరువాత మాట్లాడండి. దయచేసి మీ సభ్యులను కంట్రోల్ చేయండి. సభలో నిన్న వారు సస్పెండ్ అయ్యారు, సభలో లేరు. ఒకసారి వింటే వారికి విషయం బోధపడుతుంది.

MR. SPEAKER: I request the Hon'ble Members to co-operate with the Chair. మీరు వేరే ఫార్మ్‌లో రండి.

శ్రీ కె. తారక రామారావు (పంచాయితీరాజ్ శాఖ మంత్రి): గవర్నమెంట్ ఆసరా పథకం మీద స్టేట్‌మెంట్‌ని టేబుల్ చేస్తానని అన్నది. స్పీకర్‌గారు అనుమతిస్తే షార్ట్ డిస్కషన్ పెట్టడానికి మేము సిద్ధంగా ఉన్నాము. మంత్రులుగా, డిప్యూటీ స్పీకర్‌గా పని చేసిన వారికి సభా, సాంప్రదాయాలు తెలుసు. ఈ రకంగా ప్రవర్తించడం భావ్యం కాదు. ప్రభుత్వం సవివరమైన నివేదికను టేబుల్ చేస్తుంది. నివేదిక మీద

సంతృప్తి చెందక పోతే మీరు సలహాలు ఇస్తే పాటించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దేశంలోనే అత్యధిక పెన్షన్లు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం .

(Interruptions unabated)

MR. SPEAKER: Now, the House is adjourned for ten minutes.

(The House then adjourned at 10.06 A.M)

(విరామానంతరం సభ ఉదయం 11.16 గంటలకు ప్రారంభమైనది)

11.15 ఉ.

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

(సభ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దకు వచ్చి "ఆసరా పథకంపై చర్చ జరగాలి" అంటూ నినాదాలు చేశారు)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధం-1)

*96-Q-Dr. G. Chinna Reddy and Smt. D.K. Aruna:- Will the Minister for Education be pleased to State:

a) whether it is a fact that the EAMCET counseling for the admissions into Engineering, Medicine, Agriculture and other courses have not yet been started by the State Government;

b) if so, the reasons for the delay in EAMCET counseling;

c) whether it is a fact that due to delay in EAMCET counseling the students are subjected to confusion and unrest; and

d) whether any measures are being taken to expedite EAMCET counseling?

Hon'ble Minister for Education: (Sri G. Jagadish Reddy):- a) No sir, EAMCET counseling started on 14-08-2014.

b) Does not arise.

c) Not applicable.

d) EAMCET counseling completed by 25-08-2014.

*348-Q-Sri Bigala Ganesh:- Will the Deputy Chief Minister (Medical & Health) be pleased to State:

a) the total expenditure incurred on the Super Speciality Hospital in Nizamabad and the bed strength of this Hospital;

b) whether all Heads of Departments are appointed in the Hospital; if not, the reasons therefor;

c) the sanctioned strength of the Nursing Staff, Ward Boys and other Employees for this Hospital and how many of these employees are posted and working at present;

d) the measures taken to provide and improve sanitary arrangement in the Hospital; and

e) the number of residential quarters provided to doctors and nursing staff in this Hospital so far and how is the water supply system?

Hon'ble Deputy Chief Minister (Dr. T. Rajaiah):- a) No Super Speciality Hospital in Nizamabad.

b) Does not arise.

c) Does not arise.

d) Does not arise.

e) Does not arise.

*221-Q-Sarvasri Solipeta Ramalinga Reddy and Chinta Prabhakar:- Will the Minister for Agriculture be pleased to State:

a) whether it is a fact that the Government is contemplating to establish Horticulture University in Mulugu Mandal of Medak District;

b) whether any funds have been provided; and

c) if so, the time by which the said University will be established?

Hon'ble Minister for Agriculture & Horticulture: (Sri Pocharam Srinivas Reddy):- a) Yes, Sir.

b) Yes Sir.

c) Proposal is under process with Government of India.

*9-Q-Sri Jeevan Reddy Thatiparthi:- Will the Minister for Panchayat Raj be pleased to State:

a) whether it is a fact that some private agencies are distributing pensions to widows, disabled and old aged and wages to labourers under NREGS in Karimnagar District;

b) if so, the conditions laid down therefor;

c) whether it has been brought to the notice that the said private institutions have committed irregularities; and

d) if so, the action taken against those institutions?

Hon'ble Minister for Panchayat Raj : (Sri K. Taraka Rama Rao):- a) Yes, Sir.

b) The Government has entered into an Agreement with the Axis Bank and ICICI Bank which in turn engaged Manipal and FINO, respectively as Business Correspondents for a period of two years subject to the following conditions:

(i) The Bank would provide Banking services of opening a Savings Bank account, issue of Smart Card, credit the accounts based on credit instructions received from Government and make payments based on balance available in beneficiary account through authorized Business Correspondents.

(ii) The banks shall make arrangements for commencement of EBT payments within 4 working days from the date of transfer of funds and the e-pay order from the Government. Any further delay beyond in commencing payments will attract the penal provisions.

(iii) All cases of misappropriation and malfeasance by functionaries shall be reported to the CRD within seven (7) days. Civil, criminal and disciplinary action shall be taken in all such cases and report submitted to CRD within 30 days.

(iv) In case of delay in payment of wages beyond 14 days from the closure of the musters the delay compensation payable to the beneficiaries will be recovered @ 0.3% per each day of delay from the service charges payable to the bank.

c) Yes, Sir.

d) The Commissioner, RD, issued instructions to the Regional Head, ICICI Bank and FINO on 11-03-2014 to make necessary arrangements for making disbursements to the wage seekers and to take appropriate action on the persons involved. The FINO filed (4) criminal cases against the concerned persons for misappropriation of wage payments.

*18-Q-Sarvasri T. Prakash Goud, Maganti Gopinath, Manchireddy Kishan Reddy, Dr. K. Laxman, Chintala Rama Chandra Reddy, Komatireddy Venkat Reddy, Smt. Aruna D.K. Sarvasri Talasani Srinivas Yadav and K.P. Vivekanand :- Will the Chief Minister be pleased to State:

a) the status of Godavari and Krishna III Phase Projects to provide drinking water to twin cities of Hyderabad;

b) whether it is a fact that the people of Hyderabad and its surrounding constituencies are facing problems due to supply of irregular and unsafe drinking water;

c) if so, the measures being taken in this regard;

d) whether it is also a fact that the Hyderabad Metropolitan Water Works and sewerage is over burdened financially due to appointment of excess number of Chief Engineers; and

(e) if not, the modalities followed in this regard?

Hon'ble Chief Minister : (Sri K. Chandrasekhar Rao):- a) The Godavari Drinking Water Supply Project Phase-I works of main project & ring mains are in progress. So far the main pipeline laying is completed for 96% and the conected civil, electro-mechanical works are at 80% completion stage. The Ring Mains pipelines are at 50% completion stage. The project works are programmed for completion by June' 2015. The Krishna Phase-III project works are in advanced stage of execution with main pipeline at 99% completion & civil, electro-mechanical works at 90% completion stage. The ring main pipelines are at 70% completion stage and the project is likely to be completed & commissioned partially by Dec'

2014 and full commissioning is expected by Mar' 2015.

b) & (c) No sir.

In order to have equitable distribution of water particularly in the peripheral circles, the Godavari Drinking Water Supply Project Phase-I is taken up to bring 172 Mgd and Krishna Phase-III Project to bring 90 Mgd from river Krishna as source.

(d) & (e) No sir.

All the existing Chief Engineers in the Directors cadre of Board is need based and as per requirement only.

After formation of GHMC, the service area of HMWSSB has increased from erstwhile MCH to GHMC limits covering Core City and all Peripheral Municipal Circles. In order to have effective operation and maintenance of water supply and sewerage systems in GHMC area, one Director (Chief Engineer) is incharge for O&M, One Director is incharge for Transmission Systems, One Director is incharge for Revenue aspects.

*431-Q-Sarvasri Manohar Reddy Dasari, Rasamai Balakishan, Vodithela Sathish Kumar and Smt. Gongidi Sunitha:- Will the Minister for Education be pleased to State:

a) whether it is a fact that the Government has decided to introduce English as Medium of instruction across Government schools in the State:

b) if so, the details thereon; and

c) the time of which it will be started?

Hon'ble Minister for Education: (Sri G. Jagadish Reddy):- a) Yes, sir. It is under consideration.

b) The Government has already introduced English as Medium of instruction in some of the schools. The details are as follows:

| Sl. No. | Type of Schools | No. of Schools with English Medium |
|---|---|---|
| 1. | Success Schools - Parallel sections of English Medium in the identified Govt. /ZP High Schools | 2217 |
| 2. | Model Schools | 174 |
| 3. | TSREIS (General) | 64 |
| 4. | TSSWREIS (Social Welfare) | 122 |
| 5. | TSTWREIS (Gurukulam) | 35 |
| | TOTAL: | 2612 |

c) It is under consideration.

*491-Q-Sarvasri V. Srinivas Goud, Malipeddi Sudheer Reddy, Chintala Kanaka Reddy and B. Sanjeeva Rao:- Will the Chief Minister be pleased to State:

a) the action taken to improve the Underground Drainage System in the Twin Cities of Hyderabad and the quantum of amount incurred for the last fifteen years by the previous Government; and

b) the details thereof?

Hon'ble Chief Minister: (Sri K. Chandrasekhar Rao):- a) The improvements of Underground Drainage System in Twin Cities were taken up for developing about 612 Mld capacity STPs, Trunk main sewers, sub-mains and lateral sewers costing about Rs. 1300 Crores under various schemes funded by World Bank, Megacity, NRCD, JNNURM etc. All the completed project components are put in to operational.

b) The improvements of Underground Drainage System taken up and completed includes the 20 Mld STP at Necklace Road with associated trunk sewer mains in World Bank project, 17 trunk sewer mains of 65 Km long under SIS, 592 Mld capacity STPs and 31 Km length of sewer conveying mains under NRCD, rehabilitation & strengthening and sewer network in Zone-I & II of old city for 445 Km. Also sewer network of 59 Km length with 4 STPs of 46 Mld capacity in Serilingampally and 204 Km length sewers with two STPs of total 28 Mld capacity in Rajendranagar circle taken up under JNNURM are also nearing completion.

*149-Q-Sri Ravindra Kumar Ramavath, Dr. G. Chinna Reddy, Sri Nallamothu Bhaskar Rao, Dr. K. Laxman, Sarvasri G. Kishan Reddy, T. Raja Singh, Chintala Rama Chandra Reddy and Bhatti Vikramarka Mallu:- Will the Minister for Education be pleased to State:

a) whether there is any proposal with the Government to provide free education from K.G. to P.G.;

b) if so, the criterion for the system of free education and the details of students selected for the current academic year in its full form together with the amount of budget allocated therefor; and

c) the time by which the scheme will be implemented?

Hon'ble Minister for Education : (Sri G. Jagadish Reddy):- a) Yes sir.

b) The policy of providing free education from KG to PG is in the discussion stage. No enrolment of students for the current academic year. However, an amount of Rs. 25 crores is provided in the budget for the year 2014-15 towards KG to PG programme for the purpose of planning and other preliminary work.

c) The modalities, time frame and budgetary requirement for the scheme is being worked out.

*169-Q-Sarvasri Guvvala Balaraju, Durgam Chinnaiah, Dr. K. Laxman, Sarvasri G. Kishan Reddy, N.V.S.S. Prabhakar, Chintala Rama Chandra Reddy and T. Raja Singh:- Will the Chief Minister be pleased to State:

a) whether it is a fact that there were large number of irregularities in the implementation of INDIRAMMA Housing Scheme during 2004-2014;

b) whether it is also a fact that the Government has ordered C.B.C.I.D. Inquiry into the said matter; and

c) if so, the time by which the said inquiry will be completed?

Hon'ble Chief Minister : (Sri K. Chandrasekhar Rao):- a) Yes.

b) yes, The Government Vide G.O.Rt.No. 9 of Housing (R&UH.A1) Dept. dt. 26-7-2014 ordered CID enquiry in the said matter.

c) The Government has not specified the time limit for conduct of enquiry by the CID. However the CID have started their enquiry into the matter.

MR. SPEAKER: Please take your seats. The Question Hour is over. The remaining questions are deemed to have been answered.

## వాయిదా తీర్మానాల అనుమతి గురించి

ఈనాటి వాయిదా ప్రతిపాదనలు.

1 వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు రాష్ట్ర వ్యాప్తంగా పించన్లు పొందుతున్న వారి పించన్ సౌకర్యం రద్దు అవుతుందన్న ఆందోళనలపై చర్చించుట గూర్చి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు డా.కె.లక్ష్మణ్ గారు రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిచిపోవడంతో పేద రోగులు ఇబ్బందులు పడుతున్న అంశంపై చర్చించుట గూర్చి ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ తాటి వెంకటేశ్వర్లు గారు, శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్లు మరియు 3 ఎకరాల భూ పంపిణీపై చర్చించుట గూర్చి ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

4. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ గారు కారాగారాలలో దీర్ఘవ్యాధులతో బాధపడుతున్న జీవిత ఖైదీలను మరియు వృద్ధ ఖైదీలను విడుదల చేయవలసిందిగా కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

5. వాయిదా ప్రతిపాదన ఇచ్చిన వారు శ్రీ సున్నం రాజయ్య గారు మధ్యాహ్న భోజన పథకానికి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని మరియు ఇతర సంబంధిత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

## ప్రభుత్వ బిల్లు

## 2014, తెలంగాణ ఆగంతుక నిధి బిల్లు (ప్రతిపాదించబడినది)

SRI EATALA RAJENDER: Speaker sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Contingency Fund Bill, 2014."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Contingency Fund Bill, 2014."

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

## 2014-2015 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు

**DEMANDS FOR GRANTS:**

SRI T. HARISH RAO (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.3732,10,86,000/- under Demand No.XI (11) – Roads, Buildings and Ports."

" That the Government be granted a sum not exceeding Rs.4878,67,87,000/- under Demand No.XXXV (35) – Energry. "

MR. SPEAKER: Demands moved.

SRI T. HARISH RAO: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.7286,76,06,000/- under Demand No.XXXIII (33) – Major & Medium Irrigation. "

" That the Government be granted a sum not exceeding Rs.2059,19,66,000/- under Demand No.XXXIV (34) – Minor Irrigation. "

## కోత తీర్మానముల ప్రతిపాదన (అనుబంధము-2)

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

మెదక్ జిల్లా ములుగు మండల కేంద్రం నుండి కొండపాక మండలం దుద్దెడ గ్రామ శివారు వరకు జరుగుతున్న రాజీవ్ రహదారి నిర్మాణంలో లోపాలు గుర్తించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/

ఆలేరు మండల కేంద్రం నల్లగొండ జిల్లాలో రైల్వేలైను ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

నల్గొండ ఆలేరు మండలం కేంద్రంలో ఆలేరు వాగుపై వంతెన నిర్మాణం జరగనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

వరంగల్‌జిల్లా నెక్కొండ మండలం నెక్కొండ-రంగశాయిపేట రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

రాష్ట్రంలో వివిధ రోడ్లపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

రాష్ట్రంలో వున్న అన్ని రోడ్లను నాలుగు లైన్ల రోడ్డుగా మార్చనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజక వర్గం, దుమ్ముగూడెం మండలం, పైడిగూడెం పంచాయితీ ములకనాపల్లి గ్రామంలో సి.సి.రోడ్డు, మెటల్‌రోడ్లు వేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజక వర్గం, దుమ్ముగూడెం మండలం, పైడిగూడెం పంచాయితీ ములకనాపల్లి గ్రామంలో గల వాగుపై బ్రిడ్జి నిర్మించి రాకపోకలకుయిబ్బంది లేకుండా చూడాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

రాష్ట్రంలో ఆర్.అండ్.బి. డిపార్టుమెంటులో ఇంజనీరింగ్ పోస్టులు ఖాళీగా పున్నాయి. ఇట్టి పోస్టులు శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని వివిధ కమిటీలు సిఫారసును చేసినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకొని అట్టి రోడ్ల 5 సంవత్సరాల వరకు బాధ్యుల్ని చేసేలా చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 3732,10,86,000/- for Roads, Buildings & Ports Rs. 100/-

రాష్ట్రంలో ఏజెన్సీ మారుమూల గ్రామాలు, స్లమ్ ఎరియాల్లోని పేదలు కాలనీలు, దళిత గిరిజన కాలనీలలోరోడ్లు సక్రమంగా లేక యిబ్బంది పడుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

**DEMAND NO. XXXIII- MAJOR & MEDIUM IRRIGATION**

Sri N. Bhaskar Rao:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

పోలవరం ప్రాజేక్టుకు సంబంధించి తెలంగాణా ప్రాంతంలోని ముంపు ప్రాంతాలను రక్షించుటకు చర్యలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణా ప్రాంత ఆయకట్టుకు నిర్దేశిత లక్ష్యాల మేరకు సాగునీటి సరఫరాను చేయలేకపోతున్నందుకు నిరసనగా.

Sri S. Rajender Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

రాష్ట్రంలో చెరువులు, కుంటలను పరిశుద్ధం చేసి త్రాగునీటికి అందించాలని ప్రభుత్వం ప్రతిపాదించిన వాటికి సరిపడ నిధులు కేటాయించనందులకు నిరసనగా.

Sri C. Vamshi Chand Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

నెట్టంపాడు ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు తగిన నిధులు కేటాయించనందుకు నిరసనగా.

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

నల్గొండ జిల్లా కనెకల్లు మండలం చిన్నమందారం గ్రామంలో SLBC కాలువకు లిఫ్ట్ ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

రాష్ట్రంలో పాడైపోయిన చెరువులను అధునికరణ చేయనందుకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

నీటిపారుదల రంగంలో వర్క్‌ఛార్జ్‌డ్ విధానాన్ని రద్దుపరిచి ఖాళీగా వున్న ఇంజనీరింగ్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని ప్రభుత్వం నియమించిన కమిటీలు సిఫారసు చేసినప్పటికి, భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజక వర్గం, దుమ్ముగూడెం మండలం, పైడిగూడెం పంచాయితీ ములకనాపల్లి గల వాగుపై చెరువు లేదా చెక్‌డ్యాం నిర్మించి ఆ గ్రామస్తులకు వ్యవసాయం చేసుకునే సౌకర్యం కల్పించాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, చర్ల మండలం, వద్దిపేట చెక్‌డ్యాం లేదా ఎత్తిపోతల పథకం ఏర్పాటుచేసి 22 గిరిజన గ్రామాలకు సాగు, త్రాగునీరు అందించాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 7286,76,06,000/- for Major and Medium Irrigation Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, దుమ్ముగూడెం మండలం గోదావరి నదిపై గ్రళ్ళపల్లి వద్ద ఎత్తిపోతల పథకం చేపట్టి పూర్తిగా గిరిజనులకు సంబంధించిన 25 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని కోరినా పట్టించుకోనందుకు నిరసనగా.

## DEMAND NO. XXXIV - MINOR IRRIGATION

Dr. G. Chinna Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

రాష్ట్రంలోని అనేక గ్రామాలలోని చెరువులలో పూడికలను తొలగించనందుకు నిరసనగా

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

గందమల్లగ్రామం తుర్కమల్ల మండలం నల్గొండ జిల్లాలో చెరువును పునరుద్ధరించనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

వరంగల్ జిల్లా కేసముద్రం మండలం కునుకుర్తిలో గుంటిచెరువు నిర్మాణానికి నిధులు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

నల్గొండజిల్లా రాజంపేట మండలానికి తపాస్‌పల్లి రిజర్వాయర్ నుండి నీళ్ళు ఇవ్వడానికి నిధులు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

నల్గొండ జిల్లా అత్మకూరు మండలం మునాదిగాని కలువ Extension నిర్మాణానికి జరుగుతున్న జాప్యానికి నిరసనగా

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

రాజంపేట మండలకేంద్రం నల్గొండజిల్లా చెరువును పునరుదరించడానికి నిధులు ఇవ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

నల్గొండజిల్లా చిట్యాల మండలం పెరకువర్తి గ్రామం వరకు పిల్లాయిపల్లి కాలువ (మూసి Extension) నిర్మాణంలో జాప్యానికి నిరసనగా

Sri S. Rajender Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు ఎత్తిపోతల పథకం గురించి బడ్జెట్‌లో ఏలాంటి ప్రస్తావన లేని కారణంగా నిరసనగా .

Sri T. Prakash Goud:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

రాష్ట్రంలో చెరువులను కబ్జాల నుంచి రక్షించనందులకు నిరసనగా .

Sri A. Revanth Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

రాష్ట్రంలో ఎత్తిపోతల పథకం మీద కల్వకుర్తి, నెట్టెంపాడు మధ్యతరహా ప్రాజెక్ట్‌లను పూర్తి చేస్తామని చెప్పినా ఈ బడ్జెట్‌లో మాత్రం సరిపడా నిధులు కేటాయించనందులకు నిరసనగా .

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

నల్గొండ జిల్లాలో ఫ్లోరోసిస్ నివారణా చర్యలు చేపట్టడంలో విఫలమైన ప్రభుత్వ చర్యలకు నిరసనగా .

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

నల్గొండ జిల్లాలో దేవరకొండ నియోజకవర్గంలో చెరువులను గుర్తించి వాటిని పునరుద్దరించడంకొరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలను చేపట్టనందుకు నిరసనగా .

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

పెండిగ్ ప్రాజెక్ట్‌లను పూర్తి చేయడానికి అవసరమైన మేర నిధులను కేటాయించనందులకు నిరసనగా .

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

నల్గొండ జిల్లాలోని నక్కలగండి – దిండి ప్రాజెక్టుకు పరిపాలన అనుమతుల మంజూరీలో జాప్యం పట్ల.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 2059,19,66,000/- for Minor Irrigation Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గం, వెంకటాపురం మండలం, చర్ల వాగుపై ప్రతిపాదిత చెక్ డ్యాం టి.ఎన్.పి. నిధుల ద్వారా నిర్మించి సాగు త్రాగు నీటి ఎద్దడి తీర్చాలని కోరిన పట్టించుకోనందుకు నిరసనగా.

**DEMAND NO. XXXV- ENERGY**

Dr. G. Chinna Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలోని గృహ వినియోగదారులకు విద్యుచ్ఛక్తి అప్రకటిత కోతను అమలుచేస్తున్నందుకు నిరసనగా.

Smt. D.K. Aruna:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలోని రైతాంగానికి నిరంతరంగా విద్యుత్ సరఫరాను చేయుటలో విఫలం అయినందుకు నిరసనగా.

Sri A. Revanth Reddy:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలో కరీంనగర్ జిల్లా నెదునూరు థర్మల్ పవర్ ప్లాంట్ గురించి బడ్జెట్‌లో ఏలాంటి ప్రతిపాదన లేని కారణంగా నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి గృహాలకు, వ్యవసాయానికి సరిపడ సరఫరాలేని కారణంగా ప్రజానికం తీవ్ర ఇబ్బందులు గురిఅవుతున్న సరిపడ విద్యుచ్ఛక్తిని వేరే రాష్ట్రాలనుండి కొనుగోలు చేస్తామని చెప్పిన ఇప్పటివరకు విద్యుత్‌కోతను మరియు సరిపడ నిధులు బడ్జెట్‌లో కేటాయించనందులకు నిరసనగా.

Dr. K. Laxman:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

నల్లగొండ జిల్లా కనిగల్లు మండలం చిన్నమందారం గ్రామంలో Sub-Station నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రైతులకు రోజుకు 7 గంటలు కనీసం విద్యుత్తు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

హైదరాబాద్ నగరంలోని పరిశ్రమలకు 2 రోజులు విద్యుత్తు ఆపుతున్నందుకు నిరసనగా.

Sri R. Ravindra Kumar:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రవ్యాప్తంగా పరిశ్రమలకు, సేద్యవసరాలకు గృహవసరాలకు కావలసిన విద్యుత్తును అందివ్వడంలో విఫలమౌతున్న ప్రభుత్వ విధానాలకు నిరసనగా.

Sri Sunnam Rajaiah:- Speaker Sir, I beg to move.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

పంపుసెట్లకు 9 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని, కనీసం 7 గంటలైనా నిరంతరాయంగా కరెంటు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను ఖాళీ పోస్టులలో సీనియారిటీ ప్రకారం భర్తీ చేయాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలో కరెంటు అత్యవసరాల దృష్ట్యా ప్రభుత్వ కార్యాలయాలు, పెద్ద భవనాలు, ఉమ్మడి కాంప్లెక్స్‌లపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం పూనుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

పరిశ్రమలకు రెండు రోజులు పవర్ హాలీడే ప్రకటించడంవల్ల కార్మికులు ఉపాధి కోల్పోతున్నందుకు ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపాలని కోరుతున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి విద్యుత్ ప్లాంటుకు గ్యాస్ సరఫరా చేయాలని, కె.జి.బేసిన్ నుండి గ్యాస్ రాబట్టాలని కోరుతున్నా కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ప్రతిపక్షాల సపోర్ట్ తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలో విద్యుత్ కోతల వల్ల 20 వేల చిన్న తరహా పరిశ్రమలు మూతపడుతున్నా ప్రత్యామ్నయ మార్గాలను తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణకు రావలసిన విద్యుత్ వాటా రాబట్టాలని దీనికి అన్ని రాజకీయ పక్షాలతో చర్చించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేయాలని కోరుతూ.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

రాష్ట్రంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని లేదా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు యివ్వాలని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి, నేరుగా యాజమాన్యమే వేతనాలు చెల్లించాలని, 100 శాతం ఐ.ఆర్. పి.ఎఫ్, వి.డి.ఎ. యివ్వాలని, గ్లోబల్ టెండర్లు రద్దు చేయాలని కోరుతూ ఆందోళన చేస్తున్నా పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 4878,67,87,000/- for Energy Rs. 100/-

ఖమ్మం జిల్లా భద్రాచలం నియోజకవర్గం, దుమ్ముగూడెం మండలం, అంజిపాక గ్రామంలో అదనపు పోల్స్ వేసి లోవోల్టేజి సమస్య తీర్చనందుకు నిరసనగా.

Mr. Speaker:- Cut Motion Nos. 268 to 321 are moved.

MR. SPEAKER: Demands moved. The cut motion nos. 268 to 321 are deemed to have been moved.

(INTERRUPTIONS)

శ్రీ కె. చంద్రశేఖర రావు (ముఖ్యమంత్రి): వారు సస్పెండ్ అవ్వాలనే ఉద్దేశ్యంతోనే హౌస్‌కి వచ్చారు అనుకుంట. బయట ప్రోగ్రామ్ ఫిక్స్ చేసుకొని వచ్చినట్టున్నారు.

(INTERRUPTIONS)

MR. SPEAKER: This is not correct

(అంతరాయం)

అవసరమైతే గవర్నమెంట్ చర్చకు రెడీగా ఉందని చెబుతున్నారు. I request the Members to resume their seats.

(INTERRUPTIONS)

Please co-operate.

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, పెన్షన్స్‌పై ......

(INTERRUPTIONS FROM SRI AKBARUDDUIN OWAISI)

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులకు నేను ఒకటే మనవి చేస్తున్నాను. పెన్షన్స్‌కి సంబంధించి ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుంది. I am making the Statement. లక్ష్మణ్ గారూ స్టేట్‌మెంట్ వినండి. స్టేట్‌మెంట్ అయ్యాకా we will discuss it. Let the Members resume their seats.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్): అధ్యక్షా, మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ రిజెక్ట్ చేయడం జరిగింది. ఆ విషయమై స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి గారు ముందుకు వచ్చారు. సంతోషం అధ్యక్షా. స్టేట్‌మెంట్‌పై చర్చ కొనసాగించడానికి అవకాశం ఇస్తే బాగుంటుంది. దాని యొక్క లక్ష్యం నెరవేరుతుంది. దానితోబాటు ఈరోజు ఉదయం ఏకె 47తో ఒక ఆగంతకుడు వ్యవహరించిన తీరుపై అర్జెంట్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అది లా అండ్ ఆర్డర్‌కి సంబంధించినది.

(ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీకి చెందిన డా.కె. లక్ష్మణ్ తమకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, జానారెడ్డి గారు స్టేట్‌మెంట్ అయిన తరువాత దానిపై చర్చ కావాలని అంటున్నారు. నిన్న బీజేపి నాయకుడు లక్ష్మణ్ గారు ఈ అంశం ప్రస్తావించినప్పుడు మంత్రి గారు తప్పకుండా స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పారు. అయినప్పటికీ అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై నోటీసు ఇచ్చారు. ఈ విషయంలో పూర్తి స్థాయిలో చర్చ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అక్బరుద్దీన్ ఒవైసీ గారు కూడా ఉదయం పార్కు దగ్గర జరిగిన సంఘటన గురించి .....

(ఈ సందర్భంగా "కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్"అంటూ కాంగ్రెస్ సభ్యులు అన్నారు)

ఆ పేరు మేము అనము. ఆ సంఘటనలో ఏకె 47 రైఫిల్ వచ్చిందని చెబుతున్నారు. అది దురదృష్టకరమైన సంఘటన. దాని గురించి కూడా ప్రభుత్వం డెఫినెట్‌గా స్టేట్‌మెంట్ ఇస్తుంది. డెఫినెట్‌గా ఏం జరిగిందో మీకు చెబుతాను. నేను ఇంతకు ముందే అన్నీ కనుక్కొని వచ్చాను. శాసనసభ సమావేశం ముగిసేలోపు స్టేట్‌మెంట్ ఇస్తాను. రేషన్ కార్డులు, పెన్షన్లకు సంబంధించి సభ ముందుకు అంశం వచ్చింది. దానిపై నేను ఇప్పుడు స్టేట్‌మెంట్ ఇస్తాను. క్లారిఫికేషన్స్ అంటే మొత్తం టైం అంతా దానికే అయిపోతుంది. అందరూ వరుసగా మాట్లాడితే ఇబ్బంది అవుతుంది. పూర్తి స్థాయిలో చర్చ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రభుత్వం పేదలకు ఎంతైనా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉంది. పెన్షన్స్‌కి సంబంధించి ప్రభుత్వం వెనకడుగు వేయదు. మేము ఏదో పారిపోతున్నామని చెప్పడం కరెక్ట్ కాదు. పూర్తి స్థాయిలో చర్చ చేద్దాం. అప్పుడు వారికి న్యాయం జరుగుతుంది. సభ్యులందరూ చర్చలో పాల్గొంటారు. రేపు మధ్యాహ్నం చర్చ ప్రారంభిద్దాం. నాలుగు గంటలు మాట్లాడదాం. అందరి సూచనలు విందాం. ఈరోజు స్టేట్‌మెంట్ ఇస్తాం. ప్రాథమిక సమాచారం ఉంది. కొత్తవారు క్లారిఫికేషన్స్ అడిగితే వేరు. రేపు చర్చ పెడదాం. లా అండ్ ఆర్డర్ పై ఇంతకు ముందు అడిగారు. రేపు చర్చ పెట్టండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మీరు వెళ్లి కూర్చోండి.

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు పోడియం వద్దనుండి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

## ఆసరా పింఛన్ల పథకంపై ముఖ్యమంత్రిగారి వివరణ

## ఆసరా పింఛన్ల పథకం

శ్రీ కె. చంద్రశేఖర రావు:- తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం మరియు సాంఘిక భద్రత కల్పిచడంలో భాగంగా పేదలందరు గౌరవంగా, భద్రతతో కూడిన సురక్షిత జీవితాన్ని గడిపే దృష్టితో ఆసర పింఛన్ల పథకాన్ని చేపట్టడం జరిగింది.

మన సమాజంలో ఉన్న అత్యంత నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు, వితంతువులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, ఎయిడ్స్ భాదిత వ్యక్తులు మరియు వికలాంగుల రోజు వారి కనీస అవసారాలు తీర్చి వీరందరు వారి జీవితాన్ని గౌరవంగా మరియు సామాజిక భద్రతతో బ్రతకగలిగేటట్లు సహకారం అందించడం ఈ పథకం ఉద్దేశ్యము.

గతంలో అందించిన సామాజిక భద్రత పింఛన్లు కనీస అవసరాలు తీర్చుకోడానికి కూడా సరిపోలేదు. గతంలో నెలకు వృద్ధులకు మరియు వితంతువులకు రూ. 200 మరియు వికలాంగులకు రూ. 500 ఇచ్చారు.

పెరుగుతున్న రోజువారి ఖర్చులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం ఈ ఆసరా పింఛన్ల పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పుడు ప్రభుత్వం పేద వితంతువులకు, చేనేత కార్మికులకు, కల్లుగీత కార్మికులకు, వృద్ధులకు పింఛన్ రూ. 200 నుండి రూ. 1000 మరియు పేద వికలాంగులకు పింఛన్ రూ. 500 నుండి రూ. 1500 పెంచింది.

వివిధ రకాల పింఛన్ దారులకు దేశంలోని ఇతర రాష్ట్రాలు చెల్లిస్తున్న నెలసరి పింఛన్ సొమ్ముతో పోలిస్తే మన తెలంగాణ రాష్ట్రమే అత్యధికంగా చెల్లిస్తుంది.

గతంలో పింఛన్ల చెల్లింపులకై గత ప్రభుత్వం సాలీనా రూ. 881.23 కోట్లు ఖర్చు చేస్తే ప్రస్తుతం పింఛన్లకై సాలీనా రూ. 3350 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. ఇది గతంతో పోలిస్తే 380 % అధికము.

అన్ని జిల్లాలలో పింఛన్ కొరకు 39.63 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రభుత్వం అధికారులు అర్హులయిన వారందరిని గుర్తిస్తున్నారు. అనర్హులయిన వారు లబ్ధి పొందకుండా మరియు అర్హులయిన పేదవారు ఎవ్వరూ మిగిలిపోకుండా ఈ పింఛన్లను మంజూరు చేయడం జరుగుతుంది. ప్రస్తుతం అర్హులైన పింఛన్ దారులను గుర్తించే ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.

ఇప్పటివరకు 24.21 లక్షల అర్హత కలిగిన లబ్ధి దారులను ఈ పథకం కింద పింఛన్లు మంజూరు చేయడానికి గుర్తించారు. ఆసరా పింఛన్ల పంపిణీకిగాను సంవత్సరానికి దాదాపు రూ. 3350 కోట్లు వ్యయం అయ్యే అవకాశం ఉన్నా కూడా వెనకాడకుండా నిరుపేదలు నిస్సహాయుల చేయూత ప్రభుత్వ లక్ష్యంగా ఆసరా పింఛన్ల పథకాన్ని ప్రారంభించాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి (మైకు లేకుండా)ః అధ్యక్షా, పంచాయతీరాజ్ శాఖ మంత్రి గారు ఇచ్చిన నోట్‌లో హైదరాబాదు జిల్లా నుంచి 4,22,436 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు.........

MR.SPEAKER: Now, discussion on Demands for Grants only. You raise the issue tomorrow. Yes, Sampath Kumar Garu.

SRI K.CHANDRASEKHAR RAO: Yes, exactly, you can raise the issue tomorrow.

11.30 ఉ.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, AMR ప్రాజెక్టు SLBC పనులను త్వరగా పూర్తి చేయడం గురించి 344 నిబంధన కింద నోటీసు ఇచ్చాం. ఇది చాలా ముఖ్యమైన అంశం కాబట్టి ఇదొక్కటి ముందుగా తీసుకొని దాని తరువాత డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై చర్చ చేపట్టమని నేను కోరుతున్నాను.

SRI K.CHANDRASEKHAR RAO: We are ready. No problem.

మిస్టర్ స్పీకర్ః కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారూ, మాట్లాడండి.

## 344వ నిబంధన క్రింద ప్రస్తావించబడిన అంశము

## ఎ.ఎం.ఆర్. ప్రాజెక్ట్ - ఎస్.ఎల్.బిసి. పనులను త్వరగా పూర్తి చేసే ఆవశ్యకత గురించి

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి (నల్గొండ)ః అధ్యక్షా, నల్గొండ జిల్లా అనగానే నాటి సాయుధ పోరాటం నుంచే కాకుండా నేటి తెలంగాణ పోరాటం వరకు పోరాటాలలో ముందుండే జిల్లా. మా జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కట్టినప్పుడు సుమారు 70,000 ఎకరాల భూమిని మా గిరిజనులు ఇచ్చారు. ఆ ప్రాజెక్టు నిర్మించినా మా జిల్లాకు పెద్దగా ప్రయోజనం కలగకపోయినా మా జిల్లాలోని గిరిజనులు సుమారు 70,000 ఎకరాల భూమిని కోల్పోయారు. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా నల్గొండ జిల్లా అనగానే ఫ్లోరైడ్ జిల్లా అంటారు. ఇప్పటికి కూడా గ్రామాలలో త్రాగునీరు చాలా అధ్వాన్నంగా ఉన్నది. నల్గొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాలలో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్నది. మా జిల్లా ప్రజల చిరకాల కోరిక ఏమిటంటే శ్రీశైలం టన్నెల్ ద్వారా నల్గొండ జిల్లాకు దాదాపు నాలుగైదు లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని అప్పటి ముఖ్యమంత్రి అంజయ్య గారు 1981లో శంకుస్థాపన చేసినా పనులు పూర్తి చేయకుండా వదిలేశారు. 1983లో నందమూరి తారక రామారావు గారు అధికారంలోకి వచ్చిన తరువాత కూడా తెలుగుగంగతోబాటు దీనిని కూడా మొదలు పెట్టాలనే ఆలోచన ఉన్నప్పటికీ అప్పుడు కూడా పనులు చేపట్టలేదు. దీనికి ప్రత్యామ్నాయంగా తాత్కాలికంగా అక్షుప్రాజెక్టును నాగార్జునసాగర్ నుంచి లిఫ్ట్ ద్వారా తీసుకొని 30 టి.ఎం.సిల నీటిని లిఫ్ట్ ద్వారా నల్గొండ జిల్లాకు ఇవ్వడం జరిగింది కానీ ఆ లిఫ్ట్ ద్వారా ఎప్పుడు కూడా

పదిహేడు, పద్దెనిమిది టి.ఎం.సి.ల నీటికంటే ఎక్కువ వాడే అవకాశమే లేదు. ఎందుకంటే వాటర్ లెవల్ సరిపోక మోటార్లను పెట్టుకునే అవకాశముండదు. అందులో కూడా నాలుగు మోటార్లకు గాను మూడు మోటార్లను మాత్రమే ఆపరేట్ చేస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయంగా శాశ్వత పరిష్కారం కోసం 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జలయజ్ఞం చేపట్టినప్పుడు కూడా ఈ ప్రాజెక్టును విస్మరిస్తూ, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన పులిచింతల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతూ కృష్ణా డెల్టా కింద మూడవ పంటకు సాగునీటినివ్వాలని ప్రయత్నం చేస్తే మేం పెద్దఎత్తున పోరాటం చేసి శ్రీశైలం సొరంగ మార్గాన్ని సాధించుకున్నాం. దానిని 2008లో 2,813 కోట్లకు మంజూరునిచ్చి టెండర్ల ప్రక్రియను పూర్తిచేసుకొని పనులు మొదలుపెట్టారు. దాని తరువాత కొన్ని అనుకోని పరిణామాల దృష్ట్యా శ్రీశైలంలో వరదలొచ్చినప్పుడు శ్రీశైలం టన్నెల్‌కు సంబంధించిన మెషినరీ కాలిపోయింది. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగానికి సంబంధించి ఇప్పటికి 25 కిలోమీటర్లు పూర్తయిన తరువాత కొన్ని కారణాల వల్ల కాంట్రాక్టరు ఆ పనులను ఆపేయడం జరిగింది. దీనికి సంబంధించి సంబంధిత కాంట్రాక్టరు కొన్ని నిబంధనలను పెట్టారు. ఈ ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ, పాలమూరు ఎత్తిపోతల పథకం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్న సందర్భంలో శ్రీశైలం టన్నెల్ పనులకు సంబంధించిన పనులు మధ్యలో ఆగిపోయినవి పునఃప్రారంభించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. దీనికి అనుబంధంగానే బ్రాహ్మణపల్లి ఎత్తిపోతల ప్రాజెక్టుకు గతంలో రూ. 700 కోట్లతో నార్కట్‌పల్లి, నల్గొండ, చిట్యాల మొదలైన ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు ఈ ప్రభుత్వం త్రాగునీటి గ్రిడ్‌ను ఏర్పాటు చేస్తామంటున్నది కానీ ఆ విధంగా ఏర్పాటుచేసి ఒక్కొక్క మనిషికి 150 లీటర్ల త్రాగునీటిని ఇచ్చినా సమస్య పరిష్కారం కాదు. అక్కడున్న చెరువులను, కుంటలను కృష్ణా జలాలతో నింపి భూగర్భజలాలను పెంచితే కొంతవరకు పరిష్కారం దొరుకుతుందనే ఉద్దేశంతోనే నేను అప్పటి ముఖ్యమంత్రి గారితో చర్చించి లిఫ్ట్ ఇరిగేషన్‌ను ప్రారంభింపజేసి ఇప్పటివరకు రూ.800 కోట్లు ఖర్చు చేసినా, చిన్న చిన్న సమస్యలతో ఆ పనులను మధ్యలో ఆపేశారు. దాదాపు 80,000 ఎకరాలకు సాగునీరు అందించే NLC కెనాల్ కూడా మోటార్ పంప్‌లు ఏర్పాటుచేయనందున ఆ పనులు కూడా ఆగిపోయాయి. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని నల్గొండ జిల్లాను ప్రత్యేక జిల్లాగా భావించి ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి. చెరువుల పునరుద్ధరణకు రూ.2000 కోట్లు ఈ బడ్జెట్‌లో కేటాయించారు. నల్గొండ జిల్లాలో చెరువులు, కుంటలలో పూడిక తీసినా ప్రయోజనం ఉండదు. నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం రావాలంటే శ్రీశైలం సొరంగ మార్గం గానీ, NLC కెనాల్ గానీ ఉదయసముద్రం ప్రాజెక్టు గానీ, నక్కలగండి ప్రాజెక్టుల్ల పనులను పూర్తిచేయాలి. మా జిల్లా పోరాటాల జిల్లా. తెలంగాణ సాధనలో మా సోదరుడు శ్రీకాంతాచారి మొదలుకొని వేణుగోపాల్ రెడ్డి వంటి ఎంతో మంది ప్రాణాలు అర్పించిన జిల్లా మాది.

ఉదాహరణకు గుజరాత్‌లో నర్మదా ప్రాజెక్టు నిర్మాణం 1986లో చేపట్టారు. ఎన్నో అవాంతరాలు, ఆటంకాలు వచ్చి ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైంది. ఇప్పటికి ఆ ప్రభుత్వం కరెంట్ SSR రేట్లనిచ్చి త్వరలో ఆ ప్రాజెక్టును పూర్తిచేయబోతున్నారు. మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, రూ.150 కోట్లు గ్యారంటీగా ఇచ్చి సంబంధిత మెషినరీ అమెరికా నుంచి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం దీనిని స్పెషల్ కేసుగా పరిగణించి నల్గొండ జిల్లాకు సంబంధించిన శ్రీశైలం ప్రాజెక్టును, ఉదయసముద్రం ప్రాజెక్టుకు సంబంధించి ఆగిపోయిన పనులను వెంటనే పునఃప్రారంభించాలని కోరుతున్నాను. త్వరలోనే నల్గొండ జిల్లాలో నీటి సమస్య పోవాలంటే శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా గ్రావిటీ ద్వారా వస్తుంది. రూ.1000 కోట్లు అదనంగా చెల్లించి అయినా సరే ఆ ప్రాజెక్టును పూర్తి చేయాలి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయింది. గతంలో ఆంధ్ర పాలకుల నిర్లక్ష్యం వల్లనే ఫ్లోరైడ్ సమస్యకు గురయ్యాం కాబట్టి మన తెలంగాణ రాష్ట్రంలోనైనా ఫ్లోరైడ్ సమస్య నుంచి విముక్తి చేయాలని నల్గొండ ప్రజలు కోరుకుంటున్నారు.

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఈ ప్రాజెక్టు విషయం గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియనిది కాదు. ఇరిగేషన్ శాఖ మంత్రి గారు కూడా ఇప్పటికే రెవ్యూ చేసుకునే ఉంటారు. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని అడిగే ముందు మొన్నటివరకు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉన్నది, అప్పుడు ఏం చేశారని అడిగే అవకాశమున్నది. వాస్తవంగా మేం ఇప్పుడున్న పరిస్థితులలో నిరంతరం దాని గురించి పర్యూ చేయడం వల్లనే ఇప్పటివరకు 80%, 90% పనులు పూర్తి చేశారనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులు గమనించాలి. అందువల్ల ఈ ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని అడగాలనే ఉద్దేశం మాది కాదు లేదంటే పూర్తికాకపోవడం ఈ ప్రభుత్వం పొరపాటని మేం చెప్పదల్చుకోలేదు. మా విజ్ఞప్తి ఏమిటంటే ఈ ప్రాజెక్టు నల్గొండ జిల్లాకు జీవనాధారమైనది. కరవుతో కటకటలాడుతున్న నల్గొండ జిల్లాకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు తరువాత శ్రీశైలం ఎడమ కాలువ ప్రధానమైనది. 1981 నుంచి నాటి అఖిలపక్షం మొదలుకొని ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు పరంపరగా ప్రాజెక్టును పూర్తి

చేయడంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నాయి. వాటన్నింటిని నేను ఏకరువు పెట్టదల్చుకోలేదు. లేదంటే ఎవరు ఏం చేశారు, ఎవరు ఏం చేయలేదని చెప్పదల్చుకోలేదు. ఈ ప్రాజెక్టు ఇప్పటివరకు 90% పనులు పూర్తి అయ్యాయి.

ఈ ప్రాజెక్టు వలన 2,70,000 ఎకరాల సాగునీటి కోసం ఉద్దేశించి చేపట్టబడింది. 2,70,000 ఎకరాలలో HLC, LLC అని హై లెవల్, లో లెవల్‌గా విడదీసి 50,000 ఎకరాలకు, 2,20,000 ఎకరాలకని ఇచ్చారు. కానీ, దీని నీరు శ్రీశైలం ఫోర్‌షోర్ నుంచి గ్రావిటీ మీద రావాలనేది మొదటి అంశం. ఆ విధంగా నాటి ప్రభుత్వాలు ఒప్పుకొని అక్కడ ఆఫ్‌టేక్ తీసుకోవడం కూడా జరిగింది. కాని రాను రాను టన్నెలు పూర్తి అయ్యేటప్పటికి చాలా కాలం పట్టొచ్చు, దాని పర్మిషన్‌లు రావడానికి చాలా ఇబ్బంది ఉన్నదని నాటి ప్రభుత్వం తాత్కాలికంగా లిఫ్ట్ ఇరిగేషన్‌ద్వారా సాగునీటిని అందిస్తూరైతాంగానికి, జిల్లావాసులకు న్యాయం చేస్తూ ఆ తరువాత శాశ్వతంగా టన్నెల్ తీసుకోవాలన్నది ప్రాతిపదిక. కానీ 200-203 తరువాత శ్రీశైలం లెఫ్ట్ బ్యాంకు కెనాల్‌ద్వారా 2 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే కార్యక్రమం సాగుతున్నది.

**11.45 ఉ.** రెండు లక్షల ఎకరాలకు నీరు లిఫ్టు ద్వారా వస్తుంది. కాని పనులు కొన్ని పూర్తి కాలేదు. LLC 50 వేలకు రావాల్సింది అది ఇంకా పూర్తి కాలేదు. ఆగస్టుకు పూర్తి అవుతుంది అనుకున్నా, ఇంకా 56 నెలలు లేటు అయ్యేట్టు ఉంది. దానికి తోడు మా ప్రభుత్వం, నాటి ప్రభుత్వం నాగార్జునసాగర్ లెఫ్టు కెనాల్ మీద వున్న సుమారు 30 వేల ఎకరాలు లిఫ్టు ఇరిగేషన్ కూడా టాగ్ ఆన్ చేశాము. కరెంటు సేవ్ అవుతుంది. నీటి సౌకర్యానికి ఇబ్బంది జరుగకుండా వుంటుంది. ఇప్పుడు రెండు లక్షల 20 వేలు IP క్రియేట్‌చేసినాము మీరు చెప్పారు. మేము చెప్పుతాము, ప్రధానమైన back ground ప్రధానమైన అంశం ఏమిటంటె, శ్రీశైలం టన్నెల్ అత్యవసరమనే దాని గురించి మధ్యలో ఏర్పాటు చేశాము. అది పూర్తి అవుతుంది. ప్రభుత్వానికి అన్ని విధాల ఉపయోగం. ఎలక్ట్రిసిటి ఆదా అవుతుంది. రెండవది గ్రావిటిలో నీరు పోతిరెడ్డిపాడుకు పోతుంది. అదేవిధంగా కిందికి వుంది. వెంటనే నాలుగువేల క్యూసెక్కులు తీసుకోవడం జరుగుతుంది. గ్రావిటిలో నాలుగు మాసాలలో కావడానికి అవకాశం వుంది. రెండు లక్షల ఇరవై వేల ఎకారాలకు ఇబ్బంది లేదు. 50 వేల ఎకరాలకు గ్రావిటితో నీరు తీసుకునే అవకాశం వుంది. 24 నుంచి 31 కి. మి. పూర్తి అయింది. 20 కి.మి. ఇంకా నత్త నడక నడుస్తూవుంది. చాలా స్లోగా అయింది. ఆగిపోయిందని అంటున్నారు. మొత్తం ఇబ్బంది పరిస్థితుల్లో వుంది. రెవ్యూ చేశామంటున్నారు. ఎస్కలేషన్, మారిన రేట్లను ఇవ్వాలని అంటున్నారు. దానిని ఆపేస్తే, మొత్తం భారతదేశంలో ఇటువంటి టెండర్సు వచ్చే పరిస్థితి లేదు. దానికి ఏమాత్రం అడ్డంకి లేకుండా టన్నెల్‌ను పూర్తి చేస్తే, అన్ని విధాలా ఉపయోగకరమైన ప్రాజెక్టుగా ఇది ఉంటుంది. దానిని పూర్తి చేయడానికి అడ్డంకులను, ఇబ్బందులను తొలగించాలి. ధరల ఎస్కలేషన్ మీద ప్రభుత్వం రెవ్యూ చేసి, ప్రభుత్వానికి, ప్రజలకు లాభదాయకంగా వుండె విధంగా వెంటనే చేపట్టాల్సిన అవసరం వుంది. గౌరవ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో స్పెషల్ అటెన్షన్ పే చేయవలసిన అవసరం వుంది. టన్నెల్ గురించి, విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పుడే మిత్రులు చెప్పారు. దీంట్లో పెండ్లిపాకల రిజర్వాయర్, దిండి రిజర్వాయర్, ఉదయ సముద్రం లిఫ్టు ఇరిగేషన్ వుంది. టన్నెల్ వుంది. ఇది ఐ.డి. క్రాప్స్‌కు సంబంధించింది. మొత్తం డిస్ట్రిబ్యూటర్స్, కెనాల్స్, మైనర్స్ మొత్తం లైనింగు లేకపోతే, అవసరమైన ఏరియా పారదు. ఇది లైనింగు ద్వారా ఉద్దేశించినటువంటిది. సీపేజ్ అవుతున్నది. ఉద్దేశించిన లక్ష్యం నెరవేరదు. రెండు లక్షల ఎకరాలకు నీరు వదిలినా కేవలం ఇరవై వేలు మాత్రమే పారుతుంది. ప్రధానంగా చెప్పదలచుకున్నాను. మైనర్లు, ఫీల్డు ఛానల్స్, టన్నెల్స్ పూర్తి కాలేదు. రెండు లక్షల ఇరవైవేలలో ,డిస్ట్రిబ్యూషన్‌లో బాటిల్ నెక్స్ వున్నాయి. వీటిని పూర్తిచేయడానికి మీరు తీసుకోవలసిన చర్యలు తీసుకోలేదు. సిమెంటు లైనింగు మొత్తం చేయాలి. టోటల్‌గా పూర్తి చేయాలి. HLC, శ్రీశైలం నుంచి నీరు వస్తుందో LLC కి, లింకు కెనాల్ వుందో దానికి టెండర్లు పిలువలేదు. మమ్మల్ని పిలిచి రెవ్యూ చేయకపోయినా, మీరు రెవ్యూ చేసినా సరె. సత్వరమే పూర్తి చేయడానికి, వేగవంతంగా పూర్తి చేసి తెలంగాణా రాష్ట్రంలో నల్లగొండ జిల్లాకు జీవకర్ర లాంటి ఈ ప్రాజెక్టును పూర్తిచేయడంలో అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. నిధులు ఎక్కువ కేటాయించాలి. ఇప్పటికి కూడా ఇది పూర్తి చేయడానికి, రెండు వేల 500 కోట్లు, ఖర్చు అవుతున్నది. 2500 కోట్లలో 300 కోట్లు కేటాయించారు. కాబట్టి, ఈపద్ధతిలో కేటాయిస్తే, ప్రమాదం వుంది. మూడు ఎళ్లలో, నాలుగు ఎళ్లలో పూర్తి చేయడానికి ఒక ప్రతిపాదన, ప్రణాళిక పెట్టుకుని వెయ్యి కోట్లు కేటాయిస్తూ ప్రాజెక్టు పూర్తి చేయాలి. మొదలు పెట్టింది ఎప్పుడో అయినా తెలంగాణా రాష్ట్రం శ్రీశైలం ప్రాజెక్టును ఫుల్‌ఫ్లెడ్జుడుగా పూర్తి చేయాలి. సంతోషం ఈ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్ఎస్‌పికి సంబంధించి ప్రశ్న వచ్చింది. ఎవరి వాదన వారిది. ప్రభుత్వం గుర్తు చేసుకుంటోంది. ఎప్పుడో ఎనౌన్సు చేయడానికి ప్రయత్నం చేస్తుంది. దీని బ్యాగ్రౌండు తెలియచేస్తున్నాను తప్ప

దీనిపై పట్టు పట్టి చెప్పడం లేదు. మీకు ఇది లేదనే విషయం కాదు . నా రెక్వెస్టు ఎమిటంటె, అఖరుకు ఆరు కోట్లు వచ్చింది . దీనిని మేజర్ డిస్ట్రిబ్యూటర్స్, మైనర్స్, ఫీడ్ ఛానల్స్ కంప్లీట్ చేయించాలి . కొన్ని కూడిపోయె పరిస్థితి వుంది. సమగ్రంగా రెవ్యూ చేసి 80 పర్సెంటు పూర్తి అయిన ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయడానికి లైనింగు, టన్నెల్, లింకు కెనాల్‌ను వెంటనే చేపట్టాలి . అధికంగా నిధులు కేటాయించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ ఆర్.రవీంద్ర కుమార్ (దేవరకొండ): అధ్యక్షా, నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్‌తో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలు చాలా ఉన్నాయి. అత్యధిక శాతం మంది ఫ్లోరోసిస్ వ్యాధిబారిన పడుతున్నారు. ఎస్ఎల్‌బిసి ద్వారా నల్లగొండ జిల్లాలో ప్రజలకు 25 లక్షల 780 వేల ఎకరాలకు సాగునీరు, భూగర్భం లో వుండె ఫ్లోరోసిస్ వ్యాధి నివరారణకు రక్షిత తాగునీరు, సాగునీరు ద్వారా ఆ వ్యాధిని నివారించగలరని శాస్త్రజ్ఞులు, మేధావులు చెప్పుతున్నారు. దాదాపు 2813 కోట్లతో 2005లో ప్రారంభమైన SLBC సొరంగమార్గం నత్తనడకన నడుస్తున్నది. కొన్ని పనులు ఆపివేసిన సందర్భం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. మొత్తం 44 కి. మీ. సొరంగం తవ్వాల్సి వుంటె, ఇప్పటివరకు టన్నెల్ 1కు సంబంధించి , టన్నెల్ 2 కు సంబంధించి 7 కిలో మీటర్లు మెషిన్లతో, బ్లాస్టింగ్‌తో తీసినా లైనింగు పనులు పూర్తి కాలేదు. పూర్తిగా నీరు నిండి పోయింది. సొరంగం మొత్తం కూడిపోయె పరిస్థితి వుంది టన్నెల్2 కు సంబంధించిన పనులు ఆపివేశారు. కాంట్రాక్టర్లు వెళ్లిపోయారు. నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన సాగునీరు , తాగునీరు ఇవ్వాలి. ఇంత మంచి ప్రాజెక్టును వారికి మంచినీరు ఇచ్చే ప్రాజెక్టును చిన్న చూపు చూడకుండా జాగ్రత్తగా నిధులు కేటాయించవలసిన అవసరం వుంది. ఈ బడ్జెట్‌లో ఎస్ఎల్‌బిసికి 325 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. మా నల్లగొండ జిల్లా ప్రజలకు అనుమానం రేకెత్తిస్తుంది. గత ప్రభుత్వం బడ్డెట్‌లో రూ.450 కోట్లు కేటాయించింది. ఈ బడ్జెట్‌లో పెరగాల్సింది పోయి, తగ్గించారు. దాదాపు ఇప్పుడు, 1200 కోట్లు ఖర్చు చేశారు.చేయాల్సిన 70 శాతం వులు పూర్తి అయ్యాయి. నక్కలగుట్ట, పెండ్లిపాక టెండర్లను పిలిచి పనులు ప్రారంభించాలి. కెనాల్ పనులు ఇంకా 24 కి.మి. తవ్వాలి. ఎస్ఎల్‌బిసి, పూర్తి అయితే, దీనిపై ఆధారపడి వున్న దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్, నల్లగొండ నియోజకవర్గాలకు సంబంధించి 3 లక్షల ఎకరాలకు సాగునీరు కూడా వస్తుంది. మహబూబ్‌నగర్‌లో 50వేలు సాగునీరు ఇచ్చే అవకాశం వుంది. నక్కల గుట్ట, దిండి ఎత్తిపోతల పథకం, ఉదయ సముద్రం వగైరా దీని మీద ఆధారపడి వున్నాయి. దయచేసి, శ్రీశైలం సొరంగ మార్గంనుపూర్తి చేయడానికి సత్వరమే రానున్న బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాల్సిన అవసరం వుంది. ఈ పని చేస్తున్న కాంట్రాక్టర్లుకు పెరిగిన ధరలకు అనుగుణంగా ఎస్కలేషన్, పెంచాలి, లేకపోతే ఇప్పుడు వున్న ధరకు పూర్తి చేయాలి. కాంట్రాక్టర్లు చేయలేము అంటున్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో వరదలు వచ్చిన సమయంలో బోరింగులు, మెషినన్లు ఆగిపోయి నష్టం జరిగింది. పూర్తి చేయాలంటె ఇప్పుడు వున్న ధరలను పెంచాల్సిన అవసరం వుంది. వారు పనులు చేయకుండా ఆలస్యం చేస్తున్న విషయం మంత్రిగారు ఆలోచన చేశారా? మధ్యలో ఆపితే నష్టం వస్తుంది. అది పెద్దకంపెని. బయట నుంచి మెషిన్లు తేవాలి. పనులు ప్రారంభం చేయాలంటె, మధ్యలో కొత్త మెషిన్లు తేవడానికి అవకాశం లేదు . కొత్తవారు రావడానికి వీలు లేదు . అలాంటి సందర్భంలో మంత్రిగారు ఆలోచన చేయాలి . మంత్రిగారు వెంటనే శ్రీశైలం, ఎస్ఎల్‌బిసిన పూర్తి చేసి, నక్కల గుట్ట, దిండి, ఎత్తిపోతల పథకం దానికి తొందరగా పరిపాలనా అనుమతులు ఇచ్చి, నల్లగొండ జిల్లా ప్రజలకు దేవరకొండ, మునుగోడుకు సంబంధించిన ప్రజలను ఆదుకోవలసిన అవసరం వుందని, మీద్వారా మంత్రిగారిని కోరుచున్నాను. దిండి ఎత్తిపోతల పథకానిక సంబంధించిన డిపిఆర్ రిపోర్టు గౌరవ ముఖ్యమంత్రి, మంత్రిగారి దగ్గర వుంది. సర్వే పనులు పూర్తి అయ్యాయ. 6340 కోట్లు ఖర్చు చేస్తే, మూడున్న లక్షల ఎకరాలు సాగునీరు ఇవ్వవచ్చు. నల్లగొండ జిల్లా మునుగోడు తదతర ప్రాంతాలు ఎడారిగా మారబోతున్నాయి. మానవీయ కోణంతో ఆలోచించాలి. శాస్త్రజ్ఞులు కూడా అంటున్నారు. ఎడారిగా మారే పరిస్థితి వుంది. ఎక్కడ బోర్లు వేసినా, వెయ్యి ఫీట్లు వేసినా, ఫొరోసిస్ వ్యాదితో బాధపడుతున్నారు. ఆ నీరుతో , పంటలు పండించినా నల్లగొండలో పంటలు పోయె పరిస్థితి వచ్చింది. హైదరాబాదు నగరంలో ప్రజలు కొనలేని పరిస్థితి వుంది. రిపశువులు వేసినా గడ్డి ద్వారా, వచ్చిన పాలు తాగినా, పిల్లలలో ఫ్లోరోసిస్ వ్యాధి వస్తున్నది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికల ముందు వాగ్దానం చేశారు. శ్రీశైలం సొరంగమార్గం సత్వరమే పూర్తి చేసి నల్లగొండ, దిండి ప్రాంతాల వారికి మంచి నీరు అందించాలి. పరిపాలనా అనుమతులు ఇచ్చి అనేక రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న సమస్యను పరిష్కరించే దిశలో ఆలోచన చేయాలి. అన్ని రకాల రాజకీయ పార్టీలు, మరియు ఇంజనీర్లు అధికారులు కూడా ఆలోచన చేయాలి. ఈ దిండి లిఫ్టు స్కీము రాకపోతే ఈ ప్రాంతానికి నీరు వచ్చే అవకాశం లేదు. కాబట్టి అలాంటి ప్రాజెక్టును దయతో, మానవీయ కోణంలో ఆలోచన చేసి పూర్తి చేయాలి. శ్రీశైలం సొరంగ మార్గం సత్వరమే పూర్తి చేయాలి.

ప్రభుత్వం అనుమతి ఇచ్చి మహబూబునగర్, అచ్చంపేటల్లోని 5000 ఎకరాలకు నీరు ఇవ్వాలి. దీనికి ముఖ్యమంత్రిగారు మాకు మంచి ఆలోచనతో, ఎస్యూరెన్సు ఇస్తారని, ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇంకా, నాలుగు సంవత్సరాలలో 19 కి.మి. కాలువలు పూర్తి చేయడానికి ఇంకా రెండు వేల కోట్లు ఖర్చుచేసి, పూర్తి చేసి, ప్రజలను ఆదుకోవాలి. పరిపాలనా అనుమతులు ఇవ్వాలని కోరుచున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినవిధంగా, ఇది చాలా అత్యంత ప్రధానమైన ప్రాజెక్టు. ముఖ్యమంత్రిగారు మొట్టమొదటిసారిగా, ఉద్యమాలు వున్న సమయంలో నల్లగొండజిల్లా ఫ్లోరోసిస్ వ్యాధి తీరాలంటె, ఒక్కతాగు నీరే కాదు సాగునీరుకూడా అందిస్తావున్నారు. ఆ బాధలు తీరుతాయని ఎలుగెత్తి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. శ్రీ రాజారెడ్డిగారి రిపోర్టు చాల స్పష్టంగా వుంది. నల్లగొండ జిల్లాలో ప్రజల వెతలు పోతాయి. ఫ్లోరోసిస్ పోతేనే ఆ వెతలు పోతాయి. ఫ్లోరోసిస్ నుంచి విముక్తి కావాలంటె, డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడం మంచి నీరు ఇచ్చి, వాటర్ ప్లాంటు పెట్టినంత మాత్రాన వారి బాధలు తీరవు. ఫ్లోరోసిస్ పాలలో వుంది, మొత్తం వారి బతుకంతా ఫ్లోరోసిస్ మయం అయిన పరిస్థితి వుంది. ఆ జిల్లా బాధలు పోవాలంటె, కచ్చితంగా ప్రతి ఒక్కరికి సాగు నీరు అందించినప్పుడు మాత్రమే విముక్తులు అవుతారు.

12.00 మ. అధ్యక్షా, నేను ఇతర విషయాలను ప్రస్తావించడానికి ముందు ఈరోజు వాస్తవంగా ఉన్న తీరును వివరించి తరువాత ఇతర అంశాలకు వెళ్తాను. నిజానికి ఈ టన్నెల్ రెండు దశల్లో, మొదటి దశ 43.9 కిలోమీటర్లు ఉండగా ఇప్పటివరకు 23.4 కిలోమీటర్లు మాత్రమే పూర్తయ్యింది. రెండవ దశలో 7.12 కిలోమీటర్లు ఉంది. ఇది పూర్తి స్థాయిలో కంప్లీట్ అయ్యింది. ఈ పనులు వెనుకబడటానికి అనేక కారణాలున్నాయి. గత ప్రభుత్వం కొద్దిపాటి నిర్లక్ష్యంతో పాటు, కొన్ని అనుకోని కారణాల వల్ల పనులు వెనుకబడ్డాయి. అటవి శాఖ అనుమతి మొదటిదశలో రావడానికి రెండున్నర సంవత్సరాల కాలం పట్టింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి అనుమతులు రావాడానికి చాలా జాప్యం జరిగింది. ఆ తరువాత టన్నెల్ బోరింగ్ మిషన్ నిలపడానికి 9 నెలల సమయం పడుతుందని చెప్పారు. కానీ, పనులు ప్రారంభం అవ్వడానికి 19 నెలలు సమయం పట్టింది. 2009 అక్టోబర్‌లో కృష్ణా నది వరదల వలన టన్నెల్‌లోకి పూర్తి స్థాయిలో నీళ్లు రావడం వలన టన్నెల్ మునిగిపోయి పనులు ఆగిపోయాయి. అప్పటి ప్రభుత్వం వెంటనే నిర్ణయాలు తీసుకోకపోవడం, స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడం వలన, వరదల రావడం వలన దాదాపు 21నెలల పాటు పనులు ఆగిపోయాయని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

టన్నెల్ ప్రారంభించే సమయంలో భూసేకరణకు ఒక సంవత్సరం కాలం పట్టిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా కాంట్రాక్టర్ విషయానికి వస్తే అతను మొదటి దశలో చాలా ఉత్సాహంగ ఉన్నారు. కానీ, నేడు ఆ పరిస్థితి లేదు. 2005లో టెండర్లను పిలిచారు, మార్కెట్‌లో చాలా fluctuations వచ్చాయి. వాస్తవానికి సిమెంట్, fuel, steel విషయాలలో మాత్రమ price అడ్జస్ట్‌మెంట్ చేయడానికి వీలుంది. కానీ, లేబర్, మెటీరియల్ మిగతా విషయాలలో price అడ్జస్ట్‌మెంట్ చేయడానికి వీలు లేదు.

సిమెంట్, fuel, steel విషయంలో కేవలం 40శాతం మాత్రమే అవరవుతుంది, మిగతా 60శాతం కవర్ కావడం లేదు. కాంట్రాక్టర్ గతప్రభుత్వానికి కొన్ని ధరఖాస్తులు చేశారు, కానీ అవి పెండింగ్‌లో ఉండటం జరిగింది. కాంట్రాక్టర్ రెండు మూడు విషయాలు చెబుతున్నారు. ఒకటి "మార్కెట్‌లో వచ్చిన ధరల పెరుగుదల వలన చేయలేకపోతున్నాను. బోరింగ్ మిషన్ పరికరాలను ఇతరదేశాల నుంచి import చేసుకోవాలి, అక్కడ కూడా డాలర్ రేట్లలో fluctuations వచ్చిన కారణాన్ని కూడా గుర్తించి, అవి కూడా చెల్లించాలని" కోరుకుంటున్నాడు. అదేవిధంగా మిషన్ పరికరాలు కొన్నింటిని దిగుమతి చేసుకోవడం జరిగింది. దానికి సంబంధించిన కస్టమ్స్ డ్యూటి కట్టకపోవడం వలన అవి పోర్ట్‌లో ఆగిపోవడం జరిగింది. 150కోట్ల బ్యాంకు గ్యారెంటీ ఇచ్చినట్లయితే పనులు చేయడానికి సముఖంగా ఉన్నానని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చిన పరిస్థితి.

ఒకటి రూ.150కోట్లు బ్యాంక్ గ్యారెంటీ అడుగుతున్నారు. రెండవది ధరల పెరుగుదలకు అనుగుణంగా ఇటజీచ్చి అడ్జస్ట్‌మెంట్ అడుగుతున్నారు. ఈ విషయంపై డిపార్ట్‌మెంట్ పరంగా పరిశీలిస్తే ఈ ఒక్క ప్రాజెక్ట్‌కే price అడ్జస్ట్‌మెంట్ వల్ల రూ.723కోట్ల అదనపు భారం ప్రభుత్వం మీద పడుతుంది. ప్రభుత్వం ఆ రోజుల్లోనే సీరియస్‌గా చేస్తే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. పెద్దలు జానారెడ్డి గారు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతు 90శాతం పనులు పూర్తయ్యాయి అని చెప్పారు. ఇది పూర్తిగా సత్యదూరం. వాస్తవాలు చెబితే బాగుండేది. అయితే ఒక్క నిమిషం దీని గురించి ఆలోచిస్తే.....1981లో slbc సొరంగం తవ్వాలని ఆనాటి ప్రభుత్వం ప్రాధమికంగా నిర్ణయం తీసుకుంది. Lift or tunnel అనే విషయాన్ని నిర్ణయించడానికి 9 సంవత్సరాలు పట్టింది. 1990లో సొరంగం త్రవ్వాలనే నిర్ణయం తీసుకున్నారు. ఆ విషయంపై జి.ఓ ఇచ్చి పరిపాలన అనుమతులు రావడానికి 14 సంవత్సరాలు పట్టింది. 2005లో పరిపాలన అనుమతులిచ్చింది. లిఫ్టా, టన్నెలా అనే నిర్ణయానికి 9 సంవత్సరాలు, టన్నెల్ అని నిర్ణయం తీసుకున్న తరువాత పరిపాలన అనుమతులు మంజూరు చేసి, టెండర్లును పిలవడానికి

14 సంవత్సరాల సమయం పట్టింది. 14 సంవత్సరాల తరువాత 2005వ సంవత్సరంలో జి.ఓ.147 తేది 11.08.2005న రూ.2,813కోట్లతో పరిపాలన అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ అనుమతులలో మూడు అంశాలున్నాయి. ఒకటి ఈ సొరంగం తొవ్వడం. రెండవది డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. మూడవది పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ మరియు కెనాల్. పెద్దలు జానారెడ్డి గారు 80శాతం పనులు పూర్తయ్యాయని చెప్పడం జరిగింది.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీరు రికార్డ్ చూడండి. నేను టన్నెల్‌కు సంబంధించిన పనులు తప్ప మిగతా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు వచ్చే 2లక్షల20వేల ఎకరాలు గానీ, ఎల్ఎమ్‌సి ద్వారా వచ్చే 50వేల ఎకరాలు గానీ, అదీఇదీ 80-90శాతం పనులు పూర్తయ్యి ఇంకా కొన్ని మైనర్ ఫీల్డ్స్ పనులు ఆగిపోయాయి టన్నెల్ తప్ప అని చెప్పడం జరిగింది. ఆ టన్నెల్ యొక్క భాగమే ఈ రూ.2వేల కోట్లు ఇవ్వాలని అన్నాను. అదే ఈ రూ.2వేల కోట్లు ఇచ్చేది.

శ్రీ టి. హరీష్ రావు: పెద్దలు జానారెడ్డిగారు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ఏదో మొత్తం పనులు అయిపోయినయి. వారన్న పదాలను వ్రాసుకొన్నాను. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గారు మాట్లాడుతూ ... నన్ను మాట్లడనీయండి, ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. మీరన్న పదాలు గుర్తు చేస్తాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతున్నప్పుడు పూర్తిస్థాయిలో వింటే సభ్యులకు బెనిఫిట్ అవుతుంది. మరల వారు క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

మిస్టర్ స్పీకర్: వెంకట్‌రెడ్డిగారు కూర్చోండి. మీకు క్లారిఫికేషన్స్ ఉన్నాయి. మంత్రిగారు మధ్యలో ఉన్నప్పుడు interrupt చేయకూడదు కదా. కంప్లీట్ చేయనీయండి. మీకు క్లారిఫికేషన్స్‌లో సమయం ఇస్తాము.

శ్రీ కె. వెంకట్‌రెడ్డి: మంత్రిగారూ నేను 25కిలోమీటర్లు కంప్లీట్ అయ్యిందని, 19 కిలోమీటర్లు చేస్తున్నారని చెప్పాను. నేనెప్పుడు 90శాతం పనులు పూర్తయ్యాయని చెప్పలేదు. నేను సత్యదూరమైన మాటలు చెప్పడం కానీ, మీ మీద విమర్శలు చేయడం కానీ నేనెప్పుడు చేయను. ప్రాజెక్ట్ పూర్తి చేయమని గతంలోనే చెప్పాను. మీ ప్రభుత్వానికి సహకరిస్తూనే, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానని నేను గతంలోనే చెప్పాను. మీరు నా గురించి చెప్పిన సత్యదూరం, ** చెప్పాననే విషయాన్ని రికార్డులనుండి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు: పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ 90శాతం పనులు పూర్తయ్యాయని చెబితే దానిప్రకారం నేను

* withdrawn by the member.

చెబుతున్నాను. జానారెడ్డిగారి, వెంకట్‌రెడ్డిగారు మీ ఆవేదనను అర్ధం చేసుకున్నాను. కానీ ఇదే ఆవేదనను మీరు అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రిగారిని అడిగితే బాగుండేది. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వంలో పెద్దలు జానారెడ్డి గారు మంత్రిగా ఉన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగాను ఉన్నారు. ఆ రోజు మీరు పట్టించుకోక పోవడం వలనే ఈ పరిస్థితి వచ్చింది.

గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వలనే ఈ పరిస్థితి వచ్చింది. టన్నెలా? లిఫ్టా? అనే నిర్ణయానికే 9సంవత్సరాలు పట్టింది. టన్నెల్ అనే నిర్ణయం తరువాత టెండర్లు పిలవడానికి 14 సంవత్సరాలు, ఆ తరువాత అటవి అనుమతులు తేవడానికి రెండున్నర సంవత్సరాలు, అటవి అనుమతులు వచ్చాయి. అదే జి.ఓ. లో ఇంకా డిండి, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లు ఉన్నాయి. 2005లో అనుమతిస్తే మనం ఇప్పుడు మనం 2014లో ఉన్నాము. జి.ఓ. లో ఉన్నటువంటి రెండు టన్నెల్స్‌కు టెండర్లను పిలిచి ఫైనల్ చేయడానికి మీకు 9 సంవత్సరాలు పట్టింది. 2005లో సాంక్షన్ అయితే 9 సంవత్సరాల వరకు కూడా టెండర్లను పిలిచి ఫైనల్ చేయని మీరు మా ప్రభుత్వం నత్త నడక నడుస్తున్నది, మా ప్రభుత్వం పనిచేయడం లేదంటే మేము ఏవిధంగా అర్ధం చేసుకోవాలి. 1981 నుంచి 2014 వరకు 33సంవత్సరాల కింద ఆలోచించిన ప్రాజెక్టు మళ్లీ 33 సంవత్సరాల తరువాత ఈరోజు 2014లో చర్చకు రావడమే సిగ్గుచేటు. ఇది మీ యొక్క పుణ్యం. ఇది మీరు తెలంగాణా, నల్లగొండ ప్రజలకు చేసిన గొప్ప.

(అంతరాయం)

వెంకట్‌రెడ్డి గారు మాట్లాడుతు ఈ ప్రభుత్వం ఈ విషయంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని చెప్పడం వలన నేను చెబుతున్నాను. మన గౌరవ ముఖ్యమంత్రి గారు టన్నెల్ ఆపరేటర్‌ను అమెరికా నుండి పిలిపించి రెండున్నర గంటల సేపు మాట్లాడం జరిగింది. మీకు పూర్తిస్థాయిలో నిధులిస్తాం, ఎన్ని రోజులలో దీనిని పూర్తిచేస్తారనే విషయమై అమెరికాలో ఉన్న ఇంజనీర్‌లను పిలిపించి రెండున్నర గంటలపాటు రివ్యూ చేయడం జరిగింది. అంతటి శ్రద్ధ మా ప్రభుత్వానికి ఉన్నదని పెద్దలు వెంకట్‌రెడ్డి గారు తెలుసుకోవాలని కోరుతున్నాను. దానిలో అనేక అంశాలున్నాయి. వాటిలో సాంకేతికపరంగా వారడగుతున్న 150కోట్ల బ్యాంక్ గ్యారెంటీ, ప్రైస్ ఎస్కలేషన్ మొదలైన విషయాల గురించి ఆలోచిస్తున్నాము.

పెండ్లిపాక రిజర్వాయర్‌కు టెండర్లు పిలిచి వాటిని కనీసం ఫైనల్ చేయకపోతే మా ముఖ్యమంత్రిగారు వాటిని ఫైనలైజ్ చేసి రేపోమాపో శంఖుస్థాపన చేయటానికి సిద్ధంగా ఉన్నారు. మీరు 9

సంవత్సరాలలో టెండర్స్‌ను ఫైనల్ చేయకపోతే మేము వచ్చిన 3-4 నెలల్లోనే వాటిని ఫైనల్ చేసి ముందుకు పోతున్నాము. పనులు పూర్తిగా నిలిచిపోలేదు, ఇంతకుముందు టన్నెల్‌కి సంబంధించి 5, .6 జరుగు పని జరిగితే ఇప్పుడు మందకొడిగా జరుగుతున్నాయి. కాంట్రాక్టర్‌కు ప్రైస్ ఎస్కలేషన్ ఇస్తే ప్రభుత్వం మీద ఈ ప్రాజెక్టు వలన రూ.720కోట్ల భారం పడుతుంది, ఇతర ఏమైనా లీగల్‌గా సమస్యలు ఎదురవుతాయా అనే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మిగతా ప్రాజెక్టుల విషయంలో కూడా ఇదే విధంగా ప్రైస్ ఎస్కలేషన్ సమస్యలు వస్తే ఎలా? మొదలైనటువంటి విషయాలలో సాధ్యాసాధ్యాలను ప్రభుత్వం ఆలోచిస్తుంది. రూ.150 కోట్ల అడ్వాన్స్ విషయమై చీఫ్ సెక్రటరీ అధ్వర్యంలో ఒక హైలెవల్ కమిటీని రిఫర్ చేయడం జరిగింది. దీనిపై అతి త్వరలో ఒక నిర్ణయం తీసుకోవడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈ రకంగా మొత్తం నల్లగొండ, ఈ ప్రాజెక్టుల విషయంలో, సొరంగం విషయంలో, ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉన్నది. మీరు అటవి అనుమతులను ఆరునెలల్లోనో, ఒక సంవత్సర సమయంలోనో కేంద్రంలో ఉన్న యుపిఏ ప్రభుత్వం ద్వారా తీసుకుని వస్తే ఈ రోజు ఈ ప్రైస్ ఎస్కలేషన్ సమస్యవచ్చేదే కాదు. ఆరోజు మీరు ప్రశ్నించకపోవడం, పట్టించుకోకపోవడం వలన ఈ సమస్య వచ్చింది. ఈ బడ్జెట్‌లో రూ.325కోట్లు ప్రతిపాదించడం జరిగింది. తరువాతి బడ్జెట్ రావడానికి మనకు కేవలం 4 నెలల సమయం మాత్రమే ఉన్నది. మార్చి తరువాత కొత్త బడ్జెట్‌లో అవసరమయిన మేరకు నిధులు ప్రవేశపెడుదాం. రూ.325కోట్లు ఖర్చు చేయలన్నా, ఇప్పుడే పెండ్లిపాక రిజర్వాయర్ ఫైనల్ చేయడం జరిగింది, ఆ పనులు ప్రారంభమై పనులు వేగం పుంజుకోవడానికి వచ్చే ఆర్థిక సంవత్సరం వరకు సమయం పట్టవచ్చు. డిండి విషయంలో ఈపిసి విధానాన్ని రద్దు చేయాలని, దీనిలో చాలా అవకతవకలు, కుంభకోణాలు, జలయజ్ఞం పూర్తిగా ధనయజ్ఞం లాగా మారిందని ఈపిసిని రద్దు చేయాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయాన్ని తీసుకోవడం వలన నాన్ ఈపిసి విధానంలో టెండర్లు పిలివాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గౌరవసభ్యులందరికి తెలియజేస్తున్నాను. మీ సూచనలు ఇవ్వండి. పెద్దలు జానారెడ్డిగారు "మేము చేసిన తప్పులు చేసినాం, మా పాపాల గురించి అడగకండని" ముందుగానే చెప్పారు. వారు అనుభవంతో చెప్పారని మేము అర్థంచేసుకున్నాము.

12.15 ఇప్పుడున్న పరిస్థితులలో ఏ రకంగా ముందుకు పోవాలని
ప. ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ప్రస్తుతం ప్రైస్ అడ్జస్ట్‌మెంట్ చేయాలంటే దాదాపు రూ.700కోట్లు భారం పడుతుంది. రూ.150కోట్లు అడ్వాన్స్ అడుగుతున్నారు. మరి దానిని రద్దు చేసి కొత్తగా టెండర్లు పిలవడం కరక్టా అనేది సాంకేతికపరంగా మా ఇంజనీర్లు, డిపార్ట్‌మెంట్, హైలెవల్ కమిటీ ఆలోచన చేస్తున్నది. గౌరవ సభ్యుల వైపు నుండి కూడా ఏమైనా సూచనలు సలహాలు ఇవ్వండి. తప్పకుండా ప్రభుత్వం వాటన్నింటినీ తెలుసుకుని ఈ ప్రాజెక్టును వేగవంతంగా పూర్తిచేయడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో, నిజాయితీతో ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి ముందుకు పోతున్నాము. ఏమైనా సూచనలు, సలహాలు ఇస్తే, వాటిని పరిగణనలోకి తీసుకుని ఈ ప్రభుత్వం ముందుకు వెడుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి: దీనికి అనుబంధంగా ఉన్న మరో ప్రాజెక్టు లక్ష ఎకరాలకు సంబంధించినది ఉదయ సాగర్ ప్రాజెక్టు. అది యాభై శాతం పూర్తయింది. దాని గురించి మంత్రిగారు ప్రస్తావించలేదు. దాని గురించి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాము. కొన్ని ప్రత్యేక పరిస్థితుల క్రింద 44 కి.మీ. ఎక్కడా లేదు. దక్షిణాఫ్రికాలో ఒకటి ఉన్నది. తరువాత ఎస్ఎల్‌బిసి ఒకటి ఉన్నది. దీనిని టేకప్ చేయడమే కష్టం. జయప్రకాష్ కంపెనీ వాళ్లు అమెరికన్ రాబిన్సన్ కంపెనీతో కలిపి అగ్రిమెంట్ చేసుకుని చేస్తున్నారు. వరదలు వంటి కొన్ని ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడినప్పుడు వీటిని ప్రత్యేకంగా తీసుకోవాలి. టన్నెల్ కాలిపోవడం, భూ సేకరణ, ఫారెస్ట్ క్లియరెన్స్ మొదలైన వాటివల్ల ఆలస్యమైంది. ఇది మన బాధ్యత కాబట్టి స్పెషల్ కేస్ కింద అదనంగా వారు అడిగిన రూ.723కోట్లు చెల్లించడంతోపాటు, రూ.150 కోట్లకు బ్యాంకు గ్యారంటీ కూడా ఇస్తుంది కాబట్టి ఇబ్బంది లేదు. నర్మదా ప్రాజెక్టును ఉదాహరణగా చెప్పాను. ఇదే జయప్రకాశ్ కంపెనీ వారు టేకప్ చేస్తున్నారు. ఆ ప్రాజెక్టు కట్టవద్దని ఎన్నో ఉద్యమాలు జరిగాయి. పని ఆగిపోతే 10, 15 సంవత్సరాలు ఆ మిషనరీని స్పెషల్ కేస్ కింద పరిగణిస్తూ చేశారు. ఈ ప్రాజెక్టుకు మినిమమ్ టెండరుకు కూడా ఎవరూ రారు. ఎందుకంటే మిషన్లు ఆల్రెడీ లోపల ఉన్నాయి. వాటర్ వచ్చినప్పుడు వాటంతట అవే కొలాప్స్ అయిపోతున్నాయి. అందుకని వీటిని స్పెషల్ కేస్ కింద తీసుకోవాలని కోరుతున్నాను. నేను 2005లో రాష్ట్రం మొత్తం జలయజ్ఞం ద్వారా ప్రాజెక్టులు నిర్మించుకుని శ్రీశైలం సొరంగాన్ని విస్మరించారు. దానికంటే ముందే వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ఆఘమేఘాలమీద పులిచింతల ప్రాజెక్టుని కడుతున్నప్పుడు అక్కడ మూడో పంట కోసం తొందరపడుతున్నారు, మ్యానిఫెస్టోలో పెట్టిన ఎస్ఎల్‌బిసి సొరంగాన్ని మరచి పోతున్నారు అని నేను చెబితే కూడా పట్టించుకోలేదు. దాదాపు సంవత్సరం వరకు పోరాటం చేసి పులిచింతలలో మిషన్లు ఆపివేశాము. ఆ తరువాత 2005లో రాష్ట్రం మొత్తం మీద ప్రాజెక్టులు మొదలయ్యాక

రూ.2,800కోట్ల ప్రాజెక్టును పట్టుబట్టి సాధించాము. తరువాత భూ సేకరణ వంటి కారణాల వల్ల కొంత జాప్యం జరిగింది. 2009 వరకూ బాగానే నడిచింది. తరువాత నేను రిజైన్ చేయడం వల్ల ఫాలోఅప్ లేక ఆలస్యమైంది. గత ప్రభుత్వాల గురించి మాట్లాడుకోవడం అనవసరం. మన తెలంగాణా ప్రభుత్వం వచ్చింది కాబట్టి ఇప్పుడు మనం చేసుకోవాలి.

నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ జిల్లా. తెలంగాణా పోరాటంలో ముందున్న జిల్లా. శ్రీకాంతాచారి వంటి పోరాట యోధుడు ఉన్న జిల్లా అది. కెసిఆర్‌గారు నిరాహార దీక్షచేస్తున్నప్పుడు ప్రకటన వచ్చిన సందర్భంలో బలిదానాలను ముందుగా మా జిల్లా పిల్లలు చేసుకున్నారు. మంత్రిగారు దయచేసి ఫ్లోరైడ్ గురించి ఆలోచించండి. రూ.800కోట్లు కాదు వెయ్యి కోట్లైనా ఇచ్చి త్వరగా పూర్తిచేయాలి.

శ్రీ కె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఎస్ఎల్‌బిసి కావచ్చు మరేదైనా కావచ్చు, తెలంగాణా ఇరిగేషన్ కథ వ్యథ రాసుకుంటే రామాయణమంత, వింటే భారతమంత. ఒక రోజు సమస్య కాదు. తెలంగాణా ప్రజానీకం భయంకరమైన పోరాటం చేసిన ఉద్యమంలో ఉన్న మూడు ప్రధానమైన సమస్యలు - నిధులు, నీళ్లు, నియామకాలు. సమైక్య రాష్ట్రంలో నీళ్ల గురించి తీవ్రమైన అన్యాయం జరిగింది కాబట్టే, యావత్ తెలంగాణా పోరాటం చేసింది తత్ఫలితంగా తెలంగాణా రాష్ట్రమొచ్చింది. పెద్దలు జానారెడ్డి గారు మమ్మల్ని, మిమ్మల్ని అనకుండా పని అయ్యేట్లు చూడండి అని చెప్పారు. ఇది బుద్ధిమంతుల లక్షణం.

(సభ్యుల హర్షధ్వానాలు)

మేము మిమ్మల్ని, మీరు మమ్మల్ని అనుకుంటే వచ్చేది పొయ్యేది ఏమీ లేదు. అనవసరమైన ముచ్చట అది. మంత్రిగారు చక్కగా చెప్పారు. నేను చెప్పాలంటే ఒక గంట కూడా సరిపోదు. బయట ఉద్యమంలో ఉన్నప్పుడు ఉపన్యాసాలు చాలాసేపు చెప్పాను. తమరు కూడా విన్నారు. ఇప్పుడది మాట్లాడుకొని లాభం లేదు. చర్విత చరణం అవుతుంది. కొత్తగా రాష్ట్రం వచ్చిన ఈ సందర్భంలో తెలంగాణా ప్రజలు కన్న కలలను సఫలం చేయడానికి, ఇరిగేషన్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తిచేయడానికి ఈ ప్రభుత్వం వంద శాతం పూర్తి సంసిద్ధంగా ఉన్నది. నేను ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మొదటి వారంలో సమీక్ష చేసిన ప్రాజెక్టు ఎస్ఎల్‌బిసి. ఏమైనా తొందరగా అవుతుందేమో, స్పీడ్‌గా చేస్తే, ఆరునెలలు, సంవత్సరంలో పూర్తవుతుందని అని అమాయకంగా అధికారులను పిలిచాను. దాని వెనక బయటపడ్డ చరిత్ర వింటే కాళ్లు చేతులు చల్లబడిపోయాయి. మిత్రులు వెంకటరెడ్డి గారు చెప్పారు. ముందుకు పోరాదు, వెనక్కు పోరాదు. దానికెన్నో ఆటంకాలు ఉన్నాయి. తల్చుకుంటే బాధగా ఉన్నది. గతించిన గతం అది. టన్నెల్, ఓపెన్ కెనాల్, లిఫ్ట్ లేదా ఇంకోటి అని కొర్రీ పేశారు. తెలంగాణా యావత్తు ప్రాజెక్టులపై సమైక్య రాష్ట్రంలో ఏ విధంగా కొర్రీ పెట్టారో ఆ విధంగా అయింది. వాస్తవానికి మిషన్‌తో కాకుండా మనుషులతో టన్నెల్ తవ్విస్తే ఎప్పుడో అయిపోయేది. బ్లాస్టింగ్ చేసుకుంటే డ్రిల్ టెక్నాలజీ ఉంటుంది దాంతో త్వరగా అయిపోతుంది. దానిని ఉద్దేశ పూర్వకంగానే విస్మరించి ఉంటారని గతంలో ఆరోపణ చేశాము. ఇప్పుడు కూడా అదే భావనతో ఉన్నాము. 65 వేల క్యూసెక్కుల టన్నెల్ పోతిరెడ్డి పాడు కాలువ తవ్వుకున్నారు. కేవలం 4 వేల క్యూసెక్కుల టన్నెల్ ఇది. మూడు నెలలకు నిండుతాయి. దానికే ఇంత కథ జరిగింది. మేము సుప్రీంకోర్టులో కేసు వేశాము. ఖచ్చితంగా తెలంగాణాకు నీటి కేటాయింపులలో అన్యాయం జరిగింది కాబట్టి, చరిత్ర సృష్టించే విధంగా ముఖ్యమంత్రినైన నేనే ట్రిబ్యునల్‌కు వెళ్లి వాదిస్తాను అని చెప్పాను. దానికి కట్టుబడి ఉన్నాను. కృష్ణా జలాలలో మన వాటా సాధించి తీరతాను. మొన్న అలాట్ చేసిన 200 టిఎమ్‌సి నీళ్ల విషయంలో కూడా పద్ధతీ పాడూ లేకుండా చేశారు. దానిమీద టిఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. కాబట్టి, ఇవన్నీ మనం సవరించుకోవాలి. అన్ని పార్టీల సభ్యులకు నా ప్రార్థన ఏమంటే, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కొన్ని పీటముడి లాంటి సమస్యలు ఉన్నాయి. ఎక్కడ నుండి డబ్బులు ఎలా సమకూర్చుకోవాలి అనేదానిపై ఇప్పుడిప్పుడే ఒక నిర్ధారణకు వస్తున్నాము. టన్నెల్ తవ్వుతున్న చరిత్ర ఏమిటంటే, సొరంగం అటూ ఇటూ తవ్వుకుండా వెళ్లి మిషన్‌ను అక్కడే వదిలేస్తారు. బయటకు రాదు. ప్రపంచ వ్యాప్తంగా జరిగే టెక్నాలజీ అది. మిషన్ సప్లై చేసింది అమెరికన్ కంపెనీ. సరే వాళ్లని పిలిస్తే, నేను పని కొనసాగించండి, ముందరకు పోవాలి తప్ప వెనకకు పోవడానికి లేదు. నెలకు 0.6 కి.మీ. పని జరుగుతుంది. అంతకుమించి ఆ మిషన్ తవ్వదు. దాని కెపాసిటీ అంతే. ప్రపంచంలో ఎవ్వరూ చేయగలిగింది ఏమీ లేదు. అది కూడా ఆపకుండా చేయాలి. ఒకవేళ మధ్యలో మిషన్ పాడైపోతే అమెరికన్ సాంకేతిక నిపుణులే చేయాలి. ఇక్కడెవరూ లేరు. ఇది అంత జటిలమైన సమస్య. కాబట్టి, గత్యంతరం లేకుండా గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాల వల్ల మనం ఆ టన్నెల్‌ను కొనసాగించాలి. ఇంజనీర్లను పిలిచి ఇప్పుడు మన పరిస్థితి ఏమిటని అడిగితే, అందరికి తెలిసిన చరిత్రే సార్, దాచడానికి ఏమీ లేదు, ఎవరు ఏం నెత్తి కొట్టుకున్నా రెండు సంవత్సరాల వరకూ ఆగకుండా చేస్తే ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది. ఈ లోపల మిగతా పనులు చేసుకోమని చెప్పారు. ఇంకో 25 కి.మీ. ఓపెన్ కాలువ తవ్వాలి. దిండి కట్టాలి. అది కడితేనే నక్కలగండికి మోక్షం

వస్తుంది. దాని నుండే నక్కల గండి వస్తుంది లేకపోతే రాదు. కాబట్టి, బేస్ లేకుండా, ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లుగా ఉన్నది. నా అభ్యర్థన ఏమిటంటే నల్గొండ జిల్లా శాసన సభ్యులతో పార్టీ రహితంగా కూర్చుని ఒక నిర్ణయం తీసుకోండి. ఏ విధంగా ఆ ప్రాజెక్టుని పూర్తి చేయాలో నిర్ణయం తీసుకోండి. We are ready to go by that. ఎవరో ఒక్కళ్ల మీద వేయకుండా, సమస్యలున్నాయి కాబట్టి వాటిని మీ ముందు ఉంచుతారు. నేను వెంటనే ఆ సమావేశాన్ని పిలుస్తాము. మీరే నిర్ణయం చేయండి. దానిని మేము అమలు చేస్తాము. తెలంగాణాకు నీళ్లు సాధించే విషయంలో వంద శాతం ఈ ప్రభుత్వం రాజీలేని పోరాటం చేయడానికి, నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నది. కృష్ణా, గోదావరిపై అన్ని ప్రాజెక్టులు కడదాము. చత్తీస్‌ఘడ్ వెళ్లినప్పుడు అక్కడ ముఖ్యమంత్రిగారిని అడిగాను. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితో కూడా మట్లాడాను. మహారాష్ట్రలో మన గవర్నరే ఉన్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు కూడా కట్టి తీరాల్సిందే. కృష్ణ నీళ్లు సాధించాల్సిందే. భేషజాలు పక్కన పెట్టి ఖచ్చితంగా మనం ఈ ప్రాజెక్టులను సాధించాలి. ఎగువన ఉన్న మహారాష్ట్రతో, దిగువన ఉన్న ఆంధ్రప్రదేశ్‌తో, కర్నాటకతో సమిష్టిగా, ఏకోన్ముఖంగా పోరాడి రాష్ట్రంలో ప్రాజెక్టులు సాధించుకునే దిశగా వెడదాము. పాలమూరు ఎత్తిపోతల పథకం గురించి ఆల్‌మోస్ట్ పూర్తవుతున్నదని మొన్నీమధ్య డి.కె. అరుణగారికి చెప్పాను. అందరం కలిసి రాజకీయాలు పక్కన పెట్టి తెలంగాణా నీటి వాటాలకు సంబంధించి సాధించుకోకపోతే భవిష్యత్తు తరాలు దెబ్బతింటాయి కాబట్టి, గతంలో జరిగిన తప్పులు, లోపాలు సవరించి కొత్త రాష్ట్రంగా మనం ఏ విధంగా ముందుకు పోదామని నేను అందరినీ కోరుతున్నాను. Government is ready to take the views of the concerned Members of the House belonging to the Districts. We are fully committed to complete SLBC as soon as possible.

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, ప్రభుత్వం సత్వరం పూర్తిచేసే చర్యలను సభా ముఖంగా తెలియజేయటమే కాకుండా, హామీ ఇచ్చినందుకు నేను మా పక్షాన ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇదే సందర్భంలో గౌరవ ఇరిగేషన్ మంత్రిగారిని కొన్ని విషయాలు గుర్తు చేయదల్చుకున్నాను. గతంలో మా ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు శంకుస్థాపన చేయించడానికి రాష్ట్రముఖ్యమంత్రిని తీసుకువెళ్లాను. ఈనాడు అక్కడున్న శిలాఫలకం చూస్తే తెలుస్తుంది. ఈ ప్రాజెక్టుకు నాంది ప్రస్తావన పలికాను అనే విషయాన్ని గౌరవ మంత్రిగారు మరచిపోరాదు. విమర్శించేటప్పుడు మేము ఏం చేశామనే విషయాలు మరచిపోరాదు. పూర్తి చేయలేదు కానీ, తదుపరి ప్రభుత్వాలు పూర్తి చేయాలి. తండ్రి మొదలు పెట్టిన పనులను కొడుకు పూర్తి చేస్తాడు. ఇది ఒక పరంపర. అధ్యక్షా, అదే విధంగా మొట్టమొదట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును అప్పటి ప్రతిపక్షాలు అంగీకరించలేదు. కొత్త సభ్యులకు కొన్ని విషయాలు గుర్తు చేస్తున్నాను. నాటి ప్రతిపక్షాలు మొదట లిఫ్ట్, తరువాత టన్నెల్ అంటే కాదు, టన్నెల్ కావాలని ప్రతిపక్షం పట్టుపట్టింది.

12.30 మ. కానీ ఆలస్యం అయ్యింది. అందువల్ల టన్నల్ కావాలనే పరిస్థితి వచ్చింది. విజయ్‌భాస్కర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పి.వి.నరసింహారావు గారితో మాట్లాడి దీనికి పర్యావరణ అనుమతిని తెప్పించడం జరిగింది. పర్యావరణ అనుమతి రాకపోతే టన్నల్ తవ్వడానికి వీలు లేదు. నాటి ప్రభుత్వంపై వెంకట్‌రెడ్డి గారు, నేను తీవ్ర ప్రయత్నం చేసి టన్నల్‌ని మంజూరు చేయించాము. అయినా వివిధ కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. ప్రభుత్వం నత్తనడకన నడుస్తుందని అనలేదు. ఒకసారి చూసుకోండి. పనులు నత్తనడకన నడుస్తున్నాయని అన్నాము. రికార్డ్స్ సరి చూసుకోండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆ టన్నల్‌ను గత ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగింది. ఆ మెషినే నత్త అధ్యక్షా. జానారెడ్డి గారు నత్త కాదు, ఇరిగేషన్ మినిస్టర్ నత్త కాదు. ఆ మెషీన్ నత్త. అది నడవడమే అంత. దానికి మనం చేయగలిగింది ఏమి లేదు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఆ ప్రాజెక్ట్ అనే కాదు, ఏ ప్రాజెక్టును పూర్తి చేయడంలో అయినా సరే, వారు తీసుకున్నటువంటి నిర్ణయాలకు మా వంతు సహకారం అందిస్తాం. ఈ ప్రాజెక్టు విషయమై ఒకవేళ సమావేశం నిర్వహిస్తే, ఎప్పుడు పిలిస్తే అప్పుడు మేము రావడానికి సిద్ధంగా ఉన్నాము. గవర్నమెంట్ వెంటనే ఎస్కలేషన్ ఇవ్వాలి, హైలెవల్ కమిటీ చేసిన సిఫారసును బయట పెట్టాలి. హైలెవల్ కమిటీ అంటే గుర్తుకొచ్చింది. హైలెవల్ కమిటీ వేయడానికి నేను తీవ్ర పోరాటం చేసాను. హైలెవల్ కమిటీ నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుందామా లేదా అనేది ఆలోచించాలి. నేను ఇరిగేషన్ శాఖా మంత్రి గారికి ఒకటే గుర్తుచేస్తున్నాను. దిండి, పెండ్లిపాకల, టన్నల్ అని కాకుండా లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించిన పనులు 80-90 శాతం పూర్తి అయ్యాయని అన్నాను. దీనిని గుర్తు చేసుకోండి. ఉదయ సముద్రం ప్రాజెక్ట్ విషయం ఒక్కటే చెప్పలేదు. దాని గురించి

---

*Expunged as ordered by the chair.

చెప్పమని కోరుతున్నాను. ఏది ఏమైనా మేము అన్ని విధాలా సహకరిస్తాం, తగిన నిర్ణయం తీసుకొని సత్వరమే పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌరవ జానారెడ్డి గారు, వెంకట్‌రెడ్డి గారు సహకారమందిస్తామని చెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా తప్పకుండా త్వరలోనే నల్గొండ శాసనసభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, ఈ ప్రాజెక్ట్‌పై నిర్ణయాలు తీసుకొని, అత్యంత వేగవంతంగా దీనిని ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. ఈ ఉదయసముద్రం ప్రాజెక్ట్ గురించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రశ్నించడం జరిగింది. రూ. 699 కోట్లతో, జీఓ నం. 143 ద్వారా 2007 సంవత్సరంలో, లక్ష ఎకరాలకు నీళ్లిచ్చే ఉద్దేశ్యంతో ఈ ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టుకి దాదాపు 37 శాతం పనులు పూర్తయ్యాయి. ల్యాండ్ అక్విజిషన్ సమస్య కొంతమేరకు అదే విధంగా శ్యాండ్ సమస్య కొంతమేరకు ఉండడంతో పనులు స్లోగా జరుగుతున్నాయి. గత యుపిఏ ప్రభుత్వం, చివరి దశలో కొత్త ల్యాండ్ అక్విజిషన్ చట్టం తేవడం జరిగింది. దానిని దేశంలో రాష్ట్రాలన్నీ అడాప్ట్ చేసుకోవలసిన పరిస్థితి వచ్చినప్పటికీ 12 రాష్ట్రాలలో మాత్రమే అడాప్ట్ చేసుకున్నారు. అది కూడా పూర్తి స్థాయిలో ఇంతవరకూ ఆచరణలోకి రాలేదు. కొత్తగా వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం కూడా ఇప్పుడున్నటువంటి ల్యాండ్ అక్విజిషన్ చట్టం గురించి ఆలోచిస్తుంది. చట్టం ఈ రకంగా ఉంటే, గవర్నమెంట్ ప్రాజెక్టులు అనుకున్నంత వేగంగా ముందు సాగవని కేంద్రప్రభుత్వం ఈ విషయమై ఆలోచిస్తుందని వార్తలు వచ్చాయి. దాని మీద డిస్కషన్ జరుగుతుంది. అయినప్పటికీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని ఆలోచిస్తున్నారు. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా ఆ విషయమై తరువాత ఆలోచించుకుందాం కాని ఇప్పుడిది వెంటనే జరగాల్సి ఉందని అన్నారు. నల్గొండ, మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు సంబంధించిన ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్లాలని న్యూ ల్యాండ్ అక్విజిషన్ పాలసీని ఫైనల్ చేయడం జరిగింది. మొన్ననే నోటిఫికేషన్ వచ్చింది. ఈ విషయంలో 15 రోజులలో సూచనలు, అబ్జక్షన్స్ ఇవ్వవలసిన అవసరం ఉంది. బహుశ 1012 రోజులలో అది పూర్తయితే ఉదయ సముద్రం ప్రాజెక్టుకు సంబంధించిన ల్యాండ్ అక్విజిషన్‌ను రిజాల్వ్ చేసి, ఇసుక సమస్యను పరిష్కరించి వేగంగా పనులు చేయిస్తామని గౌరవ వెంకట్‌రెడ్డి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి: అధ్యక్షా, ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పినందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. హైలెవల్ కమిటీ అని, ఎంఎల్ఏలను పిలవాలని, లిఫ్ట్ అని, టన్నల్ అని సంవత్సరాలు అయ్యాయి. ముఖ్యమంత్రి గారు ఆ మెషినే నత్త అని చెప్పారు. ఆ ప్రాజెక్టును స్పీడప్ చెయ్యాలంటే బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వండి. వాళ్లు అడిగిన దాంట్లో తప్పు లేదు. ఈ విషయంలో తొందరగా నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. మనకిచ్చిన 30 టిఎంసిలలో 16 టియంసిల నీటి కంటే ఎక్కువ వాడుకోలేదు. ముఖ్యమంత్రి గారు ఫ్లోరైడ్ గురించి ఎప్పుడూ చెబుతారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, శాసనసభ్యులతో సమావేశం అంటే ఎప్పుడో కాదు. నేను సభ్యులకి మళ్లీ ఒకసారి reiterate చేస్తున్నాను. మనం ఫాల్స్‌ప్రెస్టేజికి వెళ్లవలసిన అవసరం లేదు. ఇది ప్రజల ఇంట్రస్ట్‌తో ముడిపడింది కాబట్టి రేపే శాసనసభ జరిగే టైమ్‌లో బ్రహ్మాండంగా దీనిపైన చర్చిద్దాం. అధికారులను పిలుద్దాం. హైలెవల్ కమిటీ అంటే ఎక్కడిదో కాదు వెంకట్‌రెడ్డి గారు. ్ఫ్ సెక్రటరీ, ్ఫ్ ఇంజనీర్లను పిలిచి ఏం చేద్దాం, ఏ విధంగా చేద్దామని చర్చిద్దాము. ఈ మధ్యన ఒక ఫ్యాషన్ అయిపోయింది. గవర్నమెంట్ ఎక్కడ ఏం చేసినా, ఎంత కమీషన్ తీసుకుందని, బట్ట కాల్చి మీద వేసే రోజులివి. ఎవరికి తెలియనవి ఇవి? ఇప్పుడు జరుగుతున్నాయి, మనం చూస్తూనే ఉన్నాం. వెంకట్‌రెడ్డి గారు మీకు ఆదరాబాదరా అక్కరలేదు. సభను వాయిదా వేసుకొని పారిపోయే ప్రభుత్వం కాదు. నేను బిఏసిలో స్పష్టంగా చెప్పాను. ఇంతకు ముందే మన శాసనసభ కార్యదర్శి గారు నా ఛాంబర్‌కి వచ్చి సార్, 23 రోజులు సభా సమావేశాలను పొడిగించవలసి వస్తుందని చెబితే, I am not for that అని అన్నాను. అదేంటి సార్ అంటే, పది రోజులు సమావేశాలను పొడిగించాలి, నేను చాలా స్టేట్‌మెంట్లు ఇవ్వాలి, ఇండస్ట్రియల్ పాలసీలు గురించి చర్చించాలి, ఇలా చాలా విషయాలు ఉన్నాయి అని చెప్పాను. మనం విపులంగా వెళ్లాలి. ఊరికే గోల చేసి బయట పడదాం, సభను అర్థాంతరంగా వాయిదా వేసి వెళ్లిపోదాం అనే మూడ్‌లో లేము. చాలా విషయాలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం ఇది. ప్రజలకు చాలా చెప్పాలి, కేజి టు పీజి ఉచిత విద్య, న్యూ ఇండస్ట్రియల్ పాలసీ వీటన్నింటి పై చర్చ జరగాలి. చాలా స్టేట్‌మెంట్స్ ప్రభుత్వం ఇవ్వాలి. అన్ని విషయాలు చర్చిద్దాం అధ్యక్షా. సాయంత్రం కూడా సభను జరుపుకుందామని చెప్పాను. we are ready to extend the House for 20 days. మేము పారిపోదలచుకోలేదు. అన్ని విషయాలపై మంచిగా కడుపునిండా

చర్చించుకుందాం. అర్థాంతరంగా బయటకి వెళ్లే పరిస్థితి లేదు, మిమ్మల్ని కూడా వదిలిపెట్టే పరిస్థితి లేదు. సమస్యలపై అందరం బాధ్యత వహించాల్సిందే. రూ. 720 కోట్లు అదనంగా ఇస్తే తప్ప నేను పని చెయ్యను అని అంటే ఆ విషయంలో ఎవరు నిర్ణయం తీసుకోవాలి? అందరం కూర్చొని నిర్ణయం తీసుకోవాలి. అందరూ మాట్లాడాలి, ముందుకు వెళ్లాలా, వెనక్కి వెళ్లాలా అని నిర్ణయం తీసుకుందాం. హైలెవల్ కమిటీ అంటే అదే వెంకటర్‌రెడ్డి గారు, వేరేది కాదు. కమిటీ వేసిన కారణం ఏమిటి? ఒకవేళ నిర్ణయం తీసుకుంటే, ఎందుకు తీసుకోవలసి వచ్చింది, దాని పద్ధతి ఏమిటని అందరం కలిసి నిర్ణయిద్దా మని రిక్వెస్ట్ చేసాను. . Tomorrow itself we will sit on SLBC. దాని తరువాత పాలమూరు ప్రాజెక్టు గురించి చర్చిద్దాము. రేపు SLBC సమావేశాన్ని పెట్టుకుందాం. ఆ అధికారులు కూడా ఇక్కడే ఉన్నారు. టాప్ టు బాటమ్, అందరి అధికారులను రప్పిద్దాము. ఇక్కడే మీటింగ్‌కి పిలుద్దాము. నేను కూడా పాల్గొంటాను. పూర్తి నిర్ణయాలు చేసి సభకు ప్రకటిద్దాం.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO BJP)

లక్ష్మణ్ గారూ నాది ఒక రిక్వెస్ట్. అచ్చంపేట శాసనసభ్యులు గువ్వల బాలరాజు గారు ఉన్నారు. ఆ ప్రాజెక్టు వారి నియోజకవర్గంలో ఉంది. కె. ప్రభాకర్ రెడ్డి గారు మునుగోడు ఎంఎల్ఏ. నక్కలగండి ప్రాజెక్టు అక్కడే ఉంది. వాళ్లందరూ కూడా చర్చించాలని పట్టుదలతో ఉన్నారు. రేపే మనం మీటింగ్ పెట్టుకున్నాం. ఆ సమావేశానికి మీరు కూడా వస్తారు. నల్గొండ జిల్లా సభ్యులనే కాదు, నల్గొండ జిల్లాకు సంబంధించి బీజేపీ ఎంఎల్ఏలు ఉన్నా లేకపోయినా మీ పార్టీ సభ్యుడిని కూడా పిలుస్తాము. సలహా చెప్పండి , అందరం కలిసి చర్చించుకొని సభలో నిర్ణయాన్ని డిక్లేర్ చేద్దామని కూడా చెప్పాను. ఉదయం జరిగిన సంఘటన పై స్టేట్‌మెంట్ ఇవ్వవలసి ఉంది.

శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్): అధ్యక్షా, జలయజ్ఞంపై బీజేపీ ప్రతినిధిగా ఈ ఎస్ఎల్‌బిసికి సంబంధించి సొరంగ కాలువల విషయంలో చర్చా వేదికలో పాల్గొన్నాను. ఆ సమయంలో జరిగినటువంటి అనేక అంశాలపై చర్చ జరిగిన నేపథ్యంలో భాగంగా కొన్ని విషయాలను చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఆ సమయంలో ఈ వర్క్‌కు సంబంధించిన అంశంలో, చాలా ముందస్తుగా కాంట్రాక్టర్లు నిర్ణయం చేయడం జరిగింది. ఆ తరువాతే టెండర్లు పిలిచారు. కేటాయింపులు జరిపారు, అన్నీ అయిపోయాయి. ఈపిసి అనే సిస్టమ్‌ని మనం రంగంలోకి తీసుకొచ్చిన తరువాత, నిర్ణీత కాలంలో, నిర్ణయించిన ఆయకట్టుకు పనులు పూర్తి చేయాలనే నిబంధనల మేరకు మనం టెండర్స్ పిలిచి ముందుకు వెళ్తున్నాం. ఆ ప్రకారం ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, రెండు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు, మూడు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులు, అయిదు సంవత్సరాలలో కొన్ని ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని, కోటి ఎకరాలకు నీళ్లు ఇస్తామని చాలా అట్టహాసంగా ఒప్పుకున్నారు. మూడు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టును పూర్తి చెయ్యాలి. ఆ సమయంలో టిపిఎం ప్రకారం అండర్ టన్నల్‌ని తీసుకొస్తామని చెప్పినప్పుడు, మూడు సంవత్సరాలలో అది పూర్తి కాదని అందరూ పేర్కొన్నారు. ఆ విధంగా పేర్కొన్న తరువాత ప్రభుత్వం ఎక్స్‌పర్ట్ కమిటీ అని చెప్పి, ఫలానా సంస్థకి దీనిని కేటాయించాలని, ముందుగా తీసుకున్న నిర్ణయం ప్రకారం జెపి సంస్థకు ఈ ప్రాజెక్టును కేటాయించి ముందుకెళ్లింది. ఈరోజు గౌరవ మంత్రి గారు చెప్పారు, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. రూ. 735 కోట్లు అదనంగా ఈ ప్రభుత్వం పైన భారం పడుతుందని అన్నారు. ఒకే విషయం అధ్యక్షా. అసలు మామూలుగా వెయ్యి కోట్ల రూపాయలతో పూర్తి కావలసిన ప్రాజెక్ట్ ఇది. తరువాత రెండు వేల కోట్ల రూపాయలకు చేరుకుంది. ప్రభుత్వం యొక్క అసమర్థత వల్ల , ఆనాటి ప్రభుత్వ నిర్ణయలోపం వల్ల ఈ ప్రభుత్వం, ఈ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. ఆ కాంట్రాక్టర్‌కే కేటాయించాలని అనేక పత్రికలలో వార్తలు వచ్చాయి. ఈ ప్రభుత్వాలు రూ. 735 కోట్లు ఈ రకంగా మనం ఇవ్వాలని నిర్ణయించిన తరువాత, యాభై ప్రాజెక్టులకు కూడా ఈ ఎస్కలేషన్‌ను వర్తింపచేయడానికి ......

12.45 మ.

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు పూర్తి స్థాయిలో తప్పుగా మాట్లాడుతున్నారు. He is misleading the House. రూ.720 కోట్లకు నిర్ణయమొచ్చిందని మీతో ఎవరు చెప్పారండీ? అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటుచేసుకొని అందరి అభిప్రాయాలు తీసుకొని నిర్ణయిద్దామని చెప్పాం. ఎందుకండీ ఇదంతా అనవసరమైన సోది? ఎస్.ఎల్.బి.సి పూర్తి చేయొద్దన్నది మీ పార్టీ ఫిలాసఫీనా?

మిస్టర్ స్పీకర్: అన్ని పార్టీల సభ్యులను అఖిలపక్షసమావేశానికి ఆహ్వానిస్తున్నారు. Now, I request the Chief Minister to make the Statement on firing at KBR park that took place today in Hyderabad.

## ప్రకటన

## హైదరాబాద్‌లోని కె.బి.ఆర్. పార్కు వద్ద జరిగిన ఫైరింగ్ ఘటనపై ముఖ్యమంత్రిగారి ప్రకటన

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ఉదయం గౌరవ సభ్యులు స్టేట్‌మెంటు అడిగారు. ఈరోజు ఉదయం అరబిందో ఫార్మా కంపెనీ ఉపాధ్యక్షుడు కంభం నిత్యానంద రెడ్డి రోజు మాదిరిగానే బంజారాహిల్స్‌లోని పార్క్‌కు మార్నింగ్ వాక్‌కు వెళ్లారు. వాకింగ్ ముగించుకొని ఉ.7.15కు కారు ఎక్కారు. ఇదే సమయంలో మరో డోర్ నుంచి ఏ.కె.47 రైఫిల్ కలిగిన బ్యాగుతో అగంతకుడు అదే కారులోకి ప్రవేశించాడు. రైఫిల్‌తో బెదిరించి డబ్బు డిమాండ్ చేశాడు. నిత్యానంద రెడ్డి గారు ఆ ఆగంతకుడిని ప్రతిఘటించారు. రైఫిల్‌ను చేతితో పక్కకు తోశారు. ఈ సమయంలో ఇద్దరి మధ్య పెనులగులాట జరిగింది. ఆ పెనుగులాటలో రైఫిల్ పేలి కారు ముందు అద్దం నుంచి బుల్లెట్లు దూసుకెళ్లాయి. కారు బాడీలోకి కూడా ఒక బుల్లెట్ దూసుకెళ్లింది. ఇది గమనించిన నిత్యానంద రెడ్డి గారి సోదరుడు ప్రసాద రెడ్డి గారు అక్కడికి చేరుకుని ఆగంతకుడిని పట్టుకునే ప్రయత్నం చేశారు. అగంతకుడు ప్రసాదరెడ్డి గారి చేతిని కొరికి ఏ.కె.47 రైఫిల్‌ను అక్కడే వదిలి పారిపోయాడు. ఈ ఘటనపై బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్‌లో 307, 363 IPC సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ కాల్పుల ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. అగంతకుడు ఉపయోగించిన ఏ.కె.47 రైఫిల్ గ్రేహౌండ్స్ విభాగానికి చెందినదిగా పోలీసులు గుర్తించారు. గత ఏడాది డిసెంబర్ 26న ఆ రైఫిల్ గ్రేహౌండ్స్ విభాగం నుంచి దొంగిలింపబడింది. ఆ ఘటనపై కూడా 408, 380 IPC సెక్షన్ల కింద నార్సింగ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు విచారణలో ఉన్నది. పోలీసులు సత్వరంగా కేసును చేధించడానికి చర్యలు తీసుకుంటున్నారు".

## 2014-2015 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థనపై చర్చ

MR.SPEAKER: Now, discussion on Demands for Grants. Mr.Sampath Kumar Garu.

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ (అలంపూర్)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలకు సంబంధించిన మరియు మాలాంటి బడుగు, బలహీనవర్గాలైన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, ఉమెన్, చైల్డ్ అండ్ డిజేబుల్డ్ వెల్ఫేర్ గురించి మాట్లాడేందుకు నాకు అవకాశమిచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గత రెండు రోజులుగా ఈ సభలో, సభవెలుపల అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధంగా జరుగుతున్న చర్యలను ఖండించడానికి నేను గొంతెత్తినందుకు కాస్త గొంతు పోయింది.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

మీరు గాలి, గాలి చేస్తారనే ఉద్దేశంతోనే నేను ముందుగా నా గొంతు పోయిందని చెబుతున్నాను. మీ అరాచకాలను ఎత్తి చూపడానికి చేసిన ప్రయత్నంలో భాగంగానే నా గొంతు పోయింది, దయచేసి రెండు నిమిషాలు ఆగమని అధ్యక్షుల వారి సమక్షంలోనే రెండు చేతులు జోడించి విజ్ఞప్తి చేశాను.

గృహ నిర్మాణానికి సంబంధించి బీద, బిక్కి, బలహీనవర్గాలకు చెందిన వారు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నదంటే కోటి ఆశలతో వేచి చూస్తుంటారు. గతంలో ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్‌ను మరుసటి రోజు పత్రికలలో చదివినప్పుడు వారికి ధమ్ బిర్యానీ తిన్నంత ఆనందంగా ఉండేది. కానీ ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను మాత్రం నిండా ధమ్ బిర్యానీ తిని చదివినా అతి సామాన్యుడితోబాటు, వ్యాపారస్థుడు గానీ, రాజకీయ నాయకుడు గానీ, విద్యావంతుడు గానీ, ఉద్యోగి గానీ, నిరుద్యోగి గానీ, అన్ని వరాలకు సంబంధించిన వారు కూడా నిండా ధమ్ బిర్యానీ తిని బడ్జెట్ చదివినా షివరింగ్ వచ్చి షుగరు, బి.పి పెరిగేటట్లుగా ఉన్నదనే విషయాన్ని మీ ద్వారా ఈ ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను.

ఈ రాష్ట్రంలో ఉండే బీదలు సొంత ఇంట్లో ఉండాలి, ఈ రాష్ట్రం గుడిసెలు లేని రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే ముందు చూపుతో, దృఢ సంకల్పంతో ముందుకెళ్లిన కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా నేను ఈ రోజు ధైర్యంగా గృహ నిర్మాణం గురించి మాట్లాడగలుగుతున్నాను. మా ప్రభుత్వం గృహ నిర్మాణం మొదలుపెట్టి ఇంకా పూర్తి చేయని వాటికి ఈ ప్రభుత్వం రూ.1000 కోట్లు కేటాయించింది. గృహ నిర్మాణానికి సంబంధించి టి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా కాకుండా పేదలకు డబుల్ బెడ్‌రూం హౌస్‌ను ఈ ఏడాది నుంచి కాకుండా వచ్చే ఏడాది నుంచి మొదలుపెడతామని మంత్రి గారు చెప్పడంతోబాటు ఈ ఏడాది కేవలం రూ.1000 కోట్లు కేటాయించారు.

ఇంకొక దౌర్భాగ్యమేమిటంటే మా ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలు, భూమి లేని నిరుపేదలు టి.ఆర్.ఎస్. పార్టీ ప్రభుత్వంలోని మంత్రివర్గాన్ని చూసి చాలా సంతోషించాం. మా సంక్షేమం గురించే ముఖ్యమంత్రి గారు ఈ శాఖలన్నింటిని వారి దగ్గరే ఉంచుకున్నారు కాబట్టి మాకు పెద్దఎత్తున న్యాయం జరుగుతుందని ఆశించాం. అయితే సంబంధిత శాఖలు ముఖ్యమంత్రి గారి దగ్గర ఉండటమే

దౌర్భాగ్యమో, లేదంటే శాఖలు ఎక్కువై స్ట్రెయిన్ కావడం మూలంగానో రూ.1000 కోట్లు గృహ నిర్మాణానికి ప్రస్తుత బడ్జెట్‌లో కేటాయించారు. అసలు పాత బిల్లులు పెండింగు ఉన్నవే రూ.1,520 కోట్లు. ఈ తెలంగాణ రాష్ట్రంలోని బీద, బిక్కి ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి వడ్డీకి తెచ్చి కట్టుకొన్నారు. బిల్లులు రాక వారంతా ఇబ్బందులు పడుతున్నారు. ఆరు నెలల ప్రభుత్వం మీది, అంతకు ముందు ఎన్నికల సందర్భంగా రెండు నెలలు, ఎన్నికలకంటే ముందు ఒకనెల గవర్నర్ గారి పాలన మొత్తం కలిపి తొమ్మిది నెలలుగా............

(మేడమ్ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మేడమ్ డెప్యూటీ స్పీకర్: జగదీశ్‌రెడ్డి గారూ.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి దగ్గర ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల శాఖలు ఉండటమే దౌర్భాగ్యం అని మాట్లాడుతున్నారు. అది పద్ధతి కాదు. ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకోవాలి. ముఖ్యమంత్రి గారి దగ్గర ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల శాఖలు ఉండటమే దౌర్భాగ్యం అని మాట్లాడితే మీరు ఇక్కడికి రావడమే దౌర్భాగ్యం అని మేం అనుకోవలసి వస్తుంది. గౌరవ శాసనసభ్యుడు ఈ విధంగా మాట్లాడటం సరైన పద్ధతా అని అడుగుతున్నాను. పాత బకాయిలు చెల్లించకుండా పెండింగు పెట్టినందుకు మీరు సిగ్గుపడాలి. దయచేసి గౌరవసభ్యులు దౌర్భాగ్యం అని మాట్లాడిన మాటను తొలగించాలి. బయట మీడియా ముందు మాట్లాడే విధంగా సభలో మాట్లాడటం మంచి పద్ధతి కాదు. సభలో డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ మీద చర్చ జరుపుకుంటున్నామనే విషయాన్ని గౌరవసభ్యులు గుర్తు పెట్టుకొని మాట్లాడితే మంచిది. మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లెక్కలకు సంబంధించి మాట్లాడమనండి. ఎన్ని గంటల సమయమైనా కూర్చొని వినడానికి మాకు ఓపిక ఉన్నది. కానీ బయట మీడియా ముందు మాట్లాడినట్లుగా సభలో మాట్లాడటం సరైంది కాదు కాబట్టి సభ్యుడు వెంటనే విత్‌డ్రా చేసుకోవాలి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: సంపత్ కుమార్ గారూ.

SRI S.A.SAMPATH KUMAR: Madam Deputy Speaker, I am not yielding, I am not deviating from the subject.

(INTERRUPTIONS)

మేడమ్ డెప్యూటీ స్పీకర్: గౌరవ సభ్యులు జానారెడ్డి గారూ.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యుడు ముఖ్యమంత్రి గారి మీద గాని ప్రభుత్వం మీద గాని అన్ పార్లమెంటరీ ల్యాంగ్వేజ్ ఉపయోగించి ఉంటే తప్పకుండా రికార్డుల నుంచి తొలగించండి. విత్‌డ్రా చేసుకోవడానికి మాకెలాంటి అభ్యంతరం లేదు. కానీ గౌరవసభ్యుడు మాట్లాడుతున్న సందర్భంలో ఆ విషయమేమున్నదో మీరు రికార్డులను పరిశీలించండి. ముఖ్యమంత్రి గారికి శాఖలు ఎక్కువ ఉండటం మూలంగానో, లేదంటే మా దౌర్భాగ్యమో అని ఆయన అనుకున్నట్లుగా ......

(INTERRUPTIONS)

ఏదైనా మీరొకసారి రికార్డులను పరిశీలించి అన్‌పార్లమెంటరీ పదాలు ఉంటే తొలగించండి. అంతే కాకుండా మేం కూడా స్వయంగా విత్‌డ్రా చేసుకుంటున్నాము. అదే విధంగా గౌరవ మంత్రిగారు ఉపయోగించిన పదాన్ని వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా ఆదేశించాలని అధ్యక్షులవారిని కోరుతున్నాను. అంతే కాకుండా సభ్యుడి ప్రసంగాన్ని కొనసాగించవలసిందిగా ఆదేశించాలని కోరుతున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: జగదీశ్‌రెడ్డి గారూ.

శ్రీ జి. జగదీశ్ రెడ్డి : అధ్యక్షా, ఈ నిమిషంలో జరిగిన సంఘటన కాబట్టి అందరు చూస్తున్న విషయమే. సభ్యుడు మాట్లాడేటప్పుడు ముఖ్యమంత్రి గారి దగ్గర మా ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల శాఖలు ఉండటమే మా దౌర్భాగ్యమనే పదాన్ని ఉపయోగిస్తే నేను దానికి ప్రతిగానే ఆ పదం మంచిది కాదు, విత్‌డ్రా చేసుకోవాలి, విత్‌డ్రా చేసుకోకపోతే మీరు రావడం కూడా దౌర్భాగ్యమే అనే పద్ధతిలో భావించాల్సి వస్తుందని చెప్పాను. ఆ పదం రికార్డుల నుంచి తొలగించడానికి వారు ఒప్పుకుంటే ఆటోమేటిక్‌గా నేను చెప్పిన పదం కూడా తొలగించినట్లే. అందులో ఎటువంటి అనుమానం లేదు.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: సంపత్ కుమార్ గారూ, కంటిన్యూ చేయండి.

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్: అధ్యక్షా, విజ్ఞత, విచక్షణ, సభా మర్యాదలు తెలిసిన వారెవరైనా నేను మాట్లాడింది తప్పు అని భావిస్తే నేను ఎటువంటి భేషజాలకు పోకుండా విత్‌డ్రా చేసుకుంటాను. మా నాయకుడు జానారెడ్డి గారు మాకు రోజూ విజ్ఞప్తి చేస్తున్నట్లుగా సభా మర్యాదలను కాపాడాలని, ఈ శాసన సభ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేయాలని చెప్పినందువల్ల మిన్నకుంటున్నామే తప్ప గాలి, గాలి చేయడం, గేలి చేయడం తెలియనివాళ్లం కాదు. గృహ నిర్మాణానికి సంబంధించి రూ.1,520/ కోట్లు పాత బకాయిలుంటే ఈ ప్రభుత్వం కేవలం రూ.1000/ కోట్లు మాత్రమే కేటాయించింది. బీదలు, నిరుపేదలు అప్పులు చేసి ఇండ్లు నిర్మించుకుని తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తుంటే ఇప్పటికి కూడా ....

(శ్రీ రసమయి బాలకిషన్ నుంచి అంతరాయం )

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్: అధ్యక్షా, సభా సంప్రదాయాలను గౌరవించాలని మిన్నకుంటున్నాం తప్పు గేలి చేయడం, గాలి చేయడం, గిల్లడం, కొరకడం, నమలడం తెలిసిన వాళ్లమే.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: రసమయి బాలకిషన్ గారూ, దయచేసి కూర్చోండి. సంపత్ కుమార్ గారూ, మీరు కంటిన్యూ చేయండి.

SRI S.A.SAMPATH KUMAR: Madam, I am here to give my opinion and Congress party's opinion. We are not slaves to listen to their voice here and go away. గృహ నిర్మాణం కోసం బడ్జెట్‌లో కేటాయించిన రూ.1000 కోట్లు సరిపోవు. ఇప్పటికే రూ.1,520 కోట్లు బకాయిలున్నాయి. రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి ఆత్మహత్య వెనుక విద్యుత్తు సమస్య, పంటలు ఎండిపోయిన రైతుల సమస్య, పెన్షన్ల సమస్య ఏ విధంగా ఉన్నదో గృహ నిర్మాణాల సమస్య కూడా అదే విధంగా ఉన్నది. నేను స్వయంగా వెళ్లి కొందరిని పరామర్శించాను.

1.00 మ. ఎన్నికలప్పుడు టు బెడ్‌రూం అన్నారు. నేను ఎది డీవియేట్ అయి మాట్లాడడం లేదు. ఎన్నికల ప్రణాళికలో వుంది. బడ్జెట్‌లో వుంది. మధ్యలో కొత్తగా వచ్చిన ప్రశ్న. కోడలు వస్తే ఎక్కడ వుండాలి, అల్లుడు వస్తే ఎక్కడ వుండాలి? మేక, గొర్రె, బర్రె ఎక్కడ కట్టుకుంటారు, పడుకుంటారు? సంతోషమే. నాతోటి ధళితులు, బీద, బిక్కి, నిరుపేదలు డబుల్ బెడ్ రూం వస్తుందనే ఆశతో వున్నారు. అది పెట్టారు సంతోషమే. ఎన్నికల్లో గెలిచిన తరువాత శాసనసభ్యులుగా వచ్చాము. సూచనలు ఇవ్వండి అన్నారు. వేలాది పెళ్లిలు ఎటెండు చేశాము. ఈరోజు చూస్తే ఒక్క డబుల్ బెడ్ రూం లేదు. అల్లుడు, కోడలు వచ్చి తిడుతున్నారు. ఎమి అయిందని తిడుతున్నారు. ఈరోజు తెలంగాణా రాష్ట్రంలో మొట్టమొదటి ప్రభుత్వంగా తెలంగాణా రాష్ట్రసమితి ఆవిర్భవించింది. ఆ నేపథ్యంలో చూసుకుంటే, అన్ని వర్గాల ప్రజలు జెఎసిలుగా ఏర్పడినారు. విద్యార్థి, ఉద్యోగులు, డాక్టర్లు అన్‌ఎంప్లాయిస్, జెఎసిలుగా ఏర్పడి అందలం ఎక్కించారు. అధికారంలోకి వస్తే, ఆ ఎన్నికల ప్రణాళికలో వున్న హామీలను నెరవేర్చకపోవడం వల్ల అల్లుండ్లు, కోడళ్లు, తెడుతున్నారు ఆ రోజు ఇచ్చిన మాటకు కట్టుబడి, వుండాలి. నిజంగా టుబెడ్ రూం వుంటుంది అనుకుంటె, ప్రభుత్వం నిర్వాకం వల్ల, నిర్లక్ష్యం వల్ల, ఇంతవరకు ఇళ్లు ఇవ్వని విషయం గమనించి అల్లుళు, కోడళ్లు జేఎసిలుగా బయట తయారవుతున్నారు. కోడళ్ల జేఎసి తయారవుతున్నది. ప్రభుత్వాన్ని నిలదీయడానికి, నిర్లక్షాన్ని ఎండగట్టడానికి అళ్లుల్లు, కోడళ్ల జెఎసి తయారవుతోంది.

(అంతరాయం)

గృహనిర్మాణానికి సంబంధించి ..... చాలా మందిని అంతరించేటట్లు చేసినా, కాంగ్రెసు పార్టీ ఎన్నో పార్టీలను పుట్టించి, అనేక పార్టీలను కలుపుకొన్న కాంగ్రెసు పార్టీ. 50 సంవత్సరాలుగా 120 కోట్లు ప్రజలు అధికారాన్ని కాంగ్రెసు పార్టీకి ఇచ్చారు. యావత్ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చి దిద్దిన సత్తా వున్న పార్టీ కాంగ్రెసు పార్టీ. ప్రజలు అయిదు దశాబ్దాలుగా అధికరం ఇచ్చారని, విజ్ఞత, విచక్షణ రాజకీయం పరిణతి వున్న వారితో మాట్లాడుతున్నాను. విజ్ఞత, విచక్షణ లేనివారితో మాట్లాడదలచుకోలేదు.

(అంతరాయం)

2009-10 లో వరదలు వచ్చాయి. పెద్ద ఎత్తున, ఇంతకు ముందు ఎన్నడూ రాని విధంగా, చరిత్రలో లేని విధంగా వరదలు వచ్చాయి. నా నియోజకవర్గంలోని అలంపూర్ 5 మండలాలను అతలాకుతలం చేసింది. గుండె బరువు ఎక్కింది. జీవాలు చనిపోయాయి. చాలా మంది చనిపోయారు ఆ సందర్భంలో మీ ప్రణాళికను నేను పూర్తిగా నమ్ముతున్నాను. విచక్షణా, విజ్ఞత వుండి, సభా మర్యాదను కాపాడాలి లేకపోతే నేను ఎమి చేయలేను. 53 ఇళ్లు ప్రభుత్వం చేయవలసినవి పెండింగులో వున్నాయని, బడ్జెట్‌లో వుంది. ఇప్పుడు, 2974 ఇళ్లకు భూమి శాంక్షన్ చేశారు. ప్లాట్లు చేసిన దాంట్లో కూడా అవకతవకలు ఉన్నాయని ఆపేశారు. అలాగే వున్నాయి. మీరు చేసిన నిర్వాకం వల్ల, అనాలోచిత చర్యల వల్ల 500 ఇళ్లకు 5 బ్లాకులు రాజోలులో కట్టలేదు. నీరు లేదు, హౌసింగు వారు, నీరు డబ్బు, ఎలక్ట్రిసిటి ఇవ్వాలి. హౌసింగు వారు ఎలక్ట్రిసిటికి డబ్బులు ఇవ్వలేదు. మీకు నిరుపేదలైన వారి ఇళ్ల గురించి పట్టదా? RWS, ఎలక్ట్రిసిటి, రెండూ కూడా హౌసింగుతో ఇంటర్‌లింక్డై వుంటుంది. బీదలకు, బిల్లులు ఇవ్వడం బందు చేశారు. ఈ రోజువరకు కూడా సేమ్. ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు, ఒక్క బిల్లూ కట్టని పరిస్థితి వుంది. ఎటువంటి డెవలప్‌మెంటు జరగలేదు. 53 ఇళ్లు అయితే, బడ్జెట్‌లో పెట్టాల్సిన అవసర లేదు. తప్పుగా పెట్టారు. 53 ఇళ్లు అయితే, నేను శాసనసభ్యుడిగా పోయి తెచ్చుకునే వాణ్ణి. అది సవరించుకోవాలి మా వరద బాధితులకు అన్యాం చేయకూడదు. ఎక్కడపోతే అక్కడ, మరీ మరీ పది సార్లు అవినీతి గురించి మాట్లాడుతున్నారు. అవినీతి రహిత సమాజం తెలంగాణా కొరకే, ఈ శాసనసభకు వచ్చినప్పుడు ప్రమాణం చేసుకుని వచ్చాను. మేము కట్టుబడి వున్నాం. అవినీతి రహిత పాలన కావాలని ఇంత పెద్ద రాష్ట్రంలో పది జిల్లాలలో, ఆరోజు 23 జిల్లాలలో పెద్ద వ్యవస్థ వుండేది. భూమి లేని నిరుపేదలకు భూమి ఇవ్వాలి. గూడు లేని, గుడిసె లేని వారిని తీర్చి

దిద్దాలనే విశాల హృదయంతో ఇవ్వాలి . 500 ఇళ్లు ఇవ్వలేదు . ఒక్కక్క నియోజకవర్గానికి 5000 నుంచి 10000 ఇల్లు కావాలి. బీద బిక్కి ప్రజలు ఎండకు ఎండిపోకుండా, వుండడానికి కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం . 2004 వరకు 5000 వుంటె, 5000 నుంచి 10000 వరకు శాంక్షన్ చేశాము. అదే Infracture వుంది. వున్న వ్యవస్థలో గుండె పెద్దది చేసి, మనసు పెద్దది చేసి ఆలోచన చేయాలి. పవర్ లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురు అయినమాట వాస్తవం. నిందితులను శిక్షించాము. CBCID ద్వారా ఎంక్వయిరి చేయించాము. ఏమాత్రం వెనుకంజ వేయలేదు. మీ అనాలోచిత చర్యల వల్ల బిల్లులు ఆపడం వల్ల పనిష్మెంటు ఇవ్వాలి. అధికారులు తప్పు చేస్తే వారిని శిక్షించాలి. పేదలకు, దళితులకు, బడుగు వర్గాలకు హింసిస్తున్నారు. కొన్ని అండర్ కన్‌స్ట్రక్షన్‌లో వున్నాయి. సగం అయ్యాయి. నా నియోజకవర్గంలో శాంతి నగర్‌లో గౌరవ మంత్రిగారు బహిరంగసభలో మాట్లాడారు . నా దగ్గర రికార్డు వుంది. నిరుపేదలకు, భూమి లేని వారికి అర్ధ ఎకరం వుంటె, రెండున్నర ఎకరాలు కలిపి ఇస్తామన్నారు . సగం ఇళ్లు కట్టినవారికి, టుబెడ్ రూం కలిపి ఇస్తామన్నారు . బీదల గురించి పెద్ద మనస్సు వుండాలి . సగం కాని ఇళ్లను డబుల్ బెడ్‌రూం కింద కన్‌వర్టు చేసి ఇవ్వాలి. పట్టాలు ఇచ్చే అవకాశం వుంది . చిత్తశుద్ధితో హౌసింగును ముందుకు తీసుకు పోయిన కాంగ్రెసు పార్టి మాది. నిలువెత్తు నిదర్శణం . మాజీ మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి గారు ఇక్కడే వున్నారు . సగంలో వున్నవారికి ఇచ్చాము . ఆ రకంగా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం వుంది సంక్షేమం, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటి, ఉమెన్, చైల్డు అండ్ disabled welfare చేశామని గర్వ పడుతున్నా ను . ఈ భారతదేశంలో ప్రజల సంక్షేమం గాని ఎప్పుడైనా ఇక్కడ జరిగిందంటె, అది కాంగ్రెసు పార్టీ హయాంలో జరిగింది . ఈరోజు భారతదేశంలో బీద, బిక్కి, ఎస్‌సి, ఎస్‌టి. బిసి, లంబాడి తండాల వారి ఇళ్లకు వెళితే నా తల్లి ఇందిరా గాంధి కనిపిస్తుంది. ఈరోజు అటువంటి ఇందిరాగాంధిగారు పుట్టిన రోజు. నాకు ఇందిరమ్మ గురించి మాట్లాడే అవకాశం దొరికింది. ఈ భారతదేశ చరిత్రలో సంక్షేమానికి పర్యాయ పదం కాంగ్రెసు ప్రభుత్వం. సంక్షేమము అంటె, భారతదేశం, భారతదేశం అంటె సంక్షేమం అంటే, కాంగ్రెసు అధ్యక్షా.. అటువంటి సంక్షేమ కార్యక్రమాలను ...........

శ్రీ టి . హరిష్‌రావు: మేడమ్ స్పీకరుగారు, గౌరవసభ్యులు సంపత్‌కుమార్ చాలా యువకులు, బాగా మాట్లాడతారని చూశాను. ఫీల్డులో వుంటూ, మంచి మాటలు చెప్పుతాడేమో అని కూర్చున్నాను. 20 నిమిషాలు మాట్లాడారు. కాంగ్రెసు గురించి చెప్పింది 15 నిమిషాలు. సబ్జెక్టు గురించి మాట్లాడింది చాలా తక్కువగా వుంది. యువకుడు, చాలా ఉత్సాహం వుంది. నేర్చుకుంటున్నారు. బాగా మాట్లాడుతున్నారు, హుందాగా మాట్లాడుతున్నారు అనుకున్నాను . నా సహకారాన్ని కూడా అందిస్తాను. సబ్జెక్టు మీద మాట్లాడండి? ఆయా రంగాలలో మేము చాలా చెప్పగలము . పది సంవత్సరాలు అధికారంలో వుండి, ఏమి చేసింది ఏ రకంగా ద్రోహం చేసింది, మోసం చేసిందో చెప్పగలము. I do not go in to it దయచేసి సబ్జెక్టు మీద మాట్లాడండి? మీ పార్టీ గురించి మాట్లాడాలంటె, గాంధిభవన్‌లో మాట్లాడండి? సభలో సబ్జెక్టు మీద మాట్లాడితే హుందాగా వుంటుంది.

శ్రీ ఎస్.వి. సంపత్‌కుమార్: కాంగ్రెసు గురించి మాట్లాడకూడదు అన్నారు. భారతదేశంలో వున్నటువంటి ఒక గొప్ప సంస్థ గురించి మాట్లాడాను . బడుగు బలహీన వర్గాల గురించి , బిసి సంక్షేమం గురించి చూస్తే, 112 బిసి కులాలు కలిపి బడ్జెట్‌లో 222 కోట్లు కేటాయించారు. దామాషా ప్రకారం 222 కోట్లు సరిపోవు . దాన్ని పెంచాల్సిన అవసరం వుంది. గత కాంగ్రెసు ప్రభుత్వం బిసిలకు సంబంధించి 12 సమాఖ్యలను ఏర్పాటు చేసింది . అన్నీ కులాలకు ఫెడరేషన్స్ ఏర్పాటు చేసి, వారి అభ్యున్నతికి కృషి చేసింది. సంతోషం, అభినందనలు కూడా తెలియచేస్తున్నాను . వారు స్వీకరించే పరిస్థితిలో లేరు . 25 కోట్లు కేటాయించారు . ఇంకా ఎనిమిదికి నిర్లక్ష్యం చేశారు . ఎక్కడ ఓట్లు పడలేదో గాని, వారికి ఇవ్వలేదు. సభలో స్పీకరుగారు లేరు. స్పీకరుగారు నేను మొన్న వెళ్లాము. చరిత్రలో ఇటువంటి మీటింగు లేదు. ఒక్క విశ్వబ్రాహ్మణ కమ్యూనిటి మిటింగు నా నియోజకవర్గంలో ఏర్పాటు చేశాము. ఇంత పెద్దగా అవుతుంది అనుకోలేదు అన్నారు. వారు కూడా వచ్చారు. స్వర్ణకారులు, విశ్వబ్రాహ్మణులుకు సంబంధించిన సమస్య చాలా కాలం నుంచి పెండింగులో వుంది . వారికి హెల్తు కార్డులు సమస్య వుంది. ఫెడరేషన్‌కు కూడా ఆరు కోట్లు, ఇచ్చారు . అది సమంజసంగా లేదు. విమర్శలు సలహాలు వస్తున్నాయి. స్వీకరించాలి. బోయలకు ఆరు కోట్ల ముప్పైలక్షలు ఇచ్చారు. మంచిది కాని, ఎస్‌టిల్లో బోయలను చేర్చాలని ఆలోచన వచ్చింది . ఎస్‌టిలకు 9 శాతం, లంబాడీలకు అయితే, 12 శాతం ఇచ్చారు. వారిలో బోయలు కూడా వున్నారు. దానికి సంబంధించి స్పష్టత ఇవ్వాలి.

1.15 ప. అదేవిధంగా మీరు పొందుపరిచిన ఎన్నికల హామీలకు కూడా ఒక డేటు, టైము పెట్టుకుని వాటిని ఆ సమయంలోపు పూర్తి చేసి ప్రజలలో ఉన్న ఆందోళనను ఎక్కువ కాకుండా చూడాలని కోరుతున్నాను. గిరిజనులు, ఎస్‌సిలు అనాదిగా

అణగదొక్కబడుతున్నారు. సమైక్య రాష్ట్రంలో ఎస్‌టి జనాభ 6.99శాతముగా ఉన్నది. ఈ రోజు తెలంగాణా రాష్ట్రంలో ఎస్‌టి జనాభ 9.34శాతముగా ఉన్నది. తెలంగాణా ప్రభుత్వం ఎస్‌టిలకు 12శాతము రిజర్వేషన్ ఇస్తామని హామి ఇచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రిగారిని, ఈ ప్రభుత్వాన్ని కూడా అభినందిస్తున్నాను, కానీ ఆ విషయంలో కూడా వారు ఏవిధంగా అమలుపరుస్తారనే విషయమై ఆందోళన చెందుతున్నారు. అసలు ఉన్నటువంటి శాతం ఎంత, ఎన్నికల సమయంలో, ఎన్నికల ప్రణాళికలో ఇచ్చినటువంటి హామీలు బడ్జెట్‌లో అంతగా కనిపించలేదని కూడా ఆందోళన చెందుతున్నారు. బడ్జెట్‌లో రూ.1549 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది.

కానీ ఐటిడిఏ, ట్రైకార్, జిసిసిల గురించి న ప్రస్తావన కానీ వాటిని ఏవిధంగా ముందుకు తీసుకెళ్తారనే ప్రస్తావనే లేదు. దేశంలోనే ఎక్కడాలేని విధంగా ప్రతి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల పేద విద్యార్థులందరూ చదువుకోవాలనే ఉద్దేశ్యంతో, మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫీజు రియంబర్స్‌మెంట్ పథకానికి కొనసాగించే విధంగా మీరు "ఫాస్ట్" పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇంతవరకు ఈ ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం "ఫాస్ట్" మీద క్లారిటి రాలేదు. మరొక విషయం మేడారం జాతర. నేను కూడా దేవుడిని నమ్ముతాను. నేను ప్రతి సంవత్సరం జాతరకు వెళ్తాను. నేను సమ్మక్క-సారలమ్మ దేవతల ఆశీస్సులతోనే ఈ సభలో అడుగుపెట్టాను. ఇదే పార్టీ, ఇదే రాజకీయ నాయకులు సమ్మక్క-సారలక్క మీద, గిరిజనుల మీద ఒలకపోసిన ప్రేమను చూపి మేడారం జాతరకు కోట్లాది రూపాయలు కేటాయిస్తారని భావించాను, కానీ కేవలం రూ.94లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. లక్షలాది భక్తులు సందర్శించుకునే పుణ్యక్షేత్రం, జాతరకు కూడా అధిక నిధులు కేటాయించాలని కోరుతున్నాము. వైద్యం అందక గిరిజన తండాలలో ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారు, చనిపోతున్నారు. వారి వైద్య సహాయం కోసం ఎన్నికల హామీలలో, ముఖ్యమంత్రి గారి ప్రసంగాలలోనూ హెలికాప్టర్ ద్వారా వైద్యసేవలు అందిస్తామని చెప్పారు.

కనీస దూరాన్ని, టు వీలర్, 4 వీలర్ వాహనాలు కూడా రావడానికి సౌకర్యం లేని గిరిజన తండాలలోకి హెలికాప్టర్‌ల ద్వారా అంబులెన్స్ సేవలు, వైద్య సేవలు వస్తాయంటే చాలా సంతోషించి పెద్ద ఎత్తున గిరిజన ప్రజలు మీ ప్రభుత్వానికి అండగా నిలిచారు. కానీ ఈ బడ్జెట్‌లో హెలికాప్టర్ ద్వారా అందించే అంబులెన్స్ సేవల గురించి, వాటికి కల్పించే వైద్య సదుపాయాల గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం చాలా అతిశయోక్తిని కలిగిస్తుంది. అదేవిధంగా ఇంకా తండాలలో ఆడపిల్లలను అమ్ముకునే పరిస్థితి ఉన్నది. కావున ఆ విషయం పైన కూడా శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. గిరిజనులకు ఇచ్చే 12శాతము రిజర్వేషన్ పైన కూడ క్లారిటి లేదు, గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని చెప్పారు, ఆ విషయంపైన కూడా క్లారిటి లేదు, హైదరాబాదులోని బంజారాహిల్స్‌లో బంజారా భవన్‌ను నిర్మిస్తామని చెప్పారు కానీ, బంజారాలకు భవనాలు లేవు కానీ బంజారాహిల్స్‌లో ఎవరుంటున్నారు? ఆదివాసి భవన్‌ను నిర్మిస్తారని చెప్పడం జరిగింది, కానీ వాటి గురించి ఎక్కడా ప్రస్థావన రాలేదు. ఇకపోతే మైనారీటిల విషయంః

میرے پیارے اقلیتی بھائیو! سی ایم صاحب نے Election Manifesto میں اقلیتوں کو 12% تحفظات دینے کا جو وعدہ کیا تھا، تو اس کی وجہ سے ساری اقلیتوں نے سی ایم صاحب کو اور ٹی آر ایس پارٹی کو ووٹ دیا۔ مگر ایک بات سوچنا چاہئے میرے بھائیو اور دوستو، کہ یہ کام کس طرح سے کیا جائے گا؟

---

How, they are going to give 12% reservations to the Minorities? There is no clarity as to how we will reach 12% reservations to the Minorities because the Congress Party …

శ్రీ ఎస్.ఎ.సంపత్ కుమార్ః అధ్యక్షా, విచారణలో ఉండగా గౌరవ మంత్రిగారు సీనియర్ మంత్రి గారు, ప్రతికల్లోని వార్తలను నమ్మకూడదని మేడమ్ మీరే చెప్పారు. పత్రిక స్టేట్‌మెంట్‌లు చూపడం కాదు, ప్రపంచంలో అతిపెద్ద అవినీతి అని చెప్పడం సరికాదు, దానిని మొదలు విత్‌డ్రా చేసుకోమని చెప్పండి, గౌరవ శాసనసభ్యులు మొదటిసారిగా వచ్చిన నన్ను ఎన్నో తప్పులు పడుతున్నారు. సీనియర్ మంత్రిగా ఉండి శాసనసభలో అలా మాట్లాడి శాసనసభను తప్పు పట్టించడం సమంజసమా అని అడుగుతున్నాను. పచ్చకామెర్లు ఉన్నవారికి లోకం అంతగా పచ్చగా కనబడుతున్నట్లు అవినీతి మీద దృష్టి ఉన్నందున వీరికి అవినీతే కనబడుతుంది కానీ, 42లక్షల ఇండ్లు కట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. పుణ్యకార్యం చేశాము. 42లక్షల ఇండ్లు కట్టిన పుణ్యం మాదైతే బిల్లులు చెల్లించకుండా ఉసురు పోసుకున్నది వాళ్లకైతది. మీ ముందు ఉన్న నేను ఎస్‌సి దళిత వర్గాల నుంచి వచ్చాను. నేను నిరుపేద దళిత కుటుంబం నుంచి వచ్చాను, అన్ని రకాల అవస్థలను అనుభవించాను. ఒక దళితుడు సమాజంలో ఎన్ని రకాల అవస్థలు, అవమానాలు, అసమానతలకు గురవుతాడో దానికి నిలువెత్తు సాక్ష్యం నేనే. అటువంటి స్థాయి నుంచి ఈ శాసనసభలో శాసనసభ్యుడిగా అడుగుపెట్టడానికి అవకాశం ఇచ్చిన

కాంగ్రెస్ పార్టీ, నా తల్లి సోనియాగాంధీ గారికి ధన్యవాదములు. ఈ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను చూస్తే, నేను ఒక దళితునిగా 60 సంవత్సరములుగా కాంగ్రెస్ పార్టీ ఇవ్వకున్నా ఈ టిఆర్ఎస్ పార్టీ ఇస్తుందని అనిపించిది. వీరు గత ప్రభుత్వాలకన్నా మా సంక్షేమం కోసం ఎక్కువగా కృషిచేస్తున్నారని అనుకొన్నాను. అనాదిగా మోసపోతున్న దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి నమ్మించి దళిత ఓట్లు ద్వారా అధికారంలోకి వచ్చినవారా* ప్రభుత్వాన్ని మీ ద్వారా హెచ్చరిస్తున్నాను. మొదటి అడుగులోనే........

1.30 మ.

(అంతరాయం)

శ్రీ రసమయి బాలకిషన్ (మానకొండూర్):అధ్యక్షా, గౌరవనీయులైన శాసనసభ్యుడు సంపత్ కుమార్‌గారికి ఒక సూటి ప్రశ్న వేస్తున్నాను. ఇంతకుముందు వారు చేసిన ఆరోపణల గురించి ఒక దళిత బిడ్డగా చిన్న క్లారిఫికేషన్. సంపత్ లాంటి వ్యక్తి తొలిసారిగా ఎన్నికైన దళితుడు కాబట్టి అతనికి అవమానంగా అనిపించవచ్చు. ఒక కూలి బిడ్డ, ఒక పాలేరు బిడ్డ, ఒక దళిత బిడ్డగా తెలంగాణా రాష్ట్రంలో అసెంబ్లీ సాక్షిగా మమ్ములను ఇక్కడకు తీసుకువచ్చినందుకు మేము అంతా గర్వపడుతున్నాము. ఈ రోజు పాలమూరు బిడ్డ సంపత్ అన్న మీద మాకు గౌరవం ఉంది. ఈ రోజు దొంగలే దొంగలు అంటే ఎందుకు భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదు. దళితుల పేరు చెప్పుకొని శవాల మీద పేలాలు ఏరుకున్న సందర్భాన్ని మేము సహించమని దళిత బిడ్డగా చెబుతున్నాను. ఇది మేము అన్న మాట కాదు. సంపత్ అన్నకు ఇంకొకమాట గుర్తు చేస్తున్నాను.

నూటికి ఇరవై మందికి నిజమే మేము పక్కా ఇళ్లు కట్టించాము అని కాంగ్రెస్ వాళ్లు అన్నారు.

మూడు కండువాలు మేసినట్టుగా మూడు రంగులు కొట్టారు
నూటికి ఇరవై మంది నిజమే ఇచ్చిరంట పక్కా ఇళ్లు
చీకట్టుకున్న ఇళ్లకు వాళ్లు పెట్టుకో లేదు కిటికీ తలుపులు
అని పాలమూరు బిడ్డ గోరేటి వెంకన్న వ్రాసిన పాట అది. ఓపికతో వినండి.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

ఓపికతో వినండి. అర్థగంట సేపు మేము భరించాము. ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయం ఊరికే తీసుకోలేదు. సభ సాక్షిగా ప్రపంచానికి అందరికీ తెలుసు. ముఖ్యమంత్రిగారు నాతో దళిత చైతన్య జ్యోతిలో ఒక పాట వ్రాయించి, పాట పాడించారు. దళితుల వాడలు ఎందుకు అలా ఉంటాయి రసమయి అని ముఖ్యమంత్రిగారు నన్ను అడిగారు. వారిని అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రిగారు అన్నారు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

ఒక మాట మాట్లాడే అవకాశం మాకు కూడా ఇవ్వాలి. ఈరోజు ముఖ్యమంత్రిగారు స్వయంగా తెలంగాణా ఉద్యమంలో ఉన్నప్పుడే దళితుల అభివృద్ధి కోసం తన భూములను దళితులకు పంచి పెట్టి, దళితులకు గౌరవం ఇచ్చిన నేత కెసిఆర్ గారు. తెలంగాణా రాకముందే దళితులకు దరిద్రం దూరం చేయాలని దళిత చైతన్య జ్యోతి ద్వారా దళిత దీనభాందవుడు అన్న పేరు తెచ్చుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు. ఈ రోజు ఒక మాట అడుగుతున్నాను. మీకు ఎందుకంత కంటగింపు? దళితులకు మూడు ఎకరాల భూమి పంచిపెట్టినందుకా, మీ కళ్లు మండి పోతున్నాయి? ఈరోజు మేము గర్వ పడుతున్నాము. మాది రాయినూతల గ్రామం . రాళ్లు రప్పలతో నిండిన భూమిని చూపించి దళిత ఓట్లు అడుక్కున్న దౌర్భాగ్యం కాంగ్రెస్ పార్టీది. ఒక దళితుడు మాట్లాడుతుంటే మీ కళ్లు మండిపోతున్నాయా? మా ముఖ్యమంత్రిగారిని మేము దళిత బిడ్డగా భావించుకుంటాము. ఆయనను చూసి దళితులమంతా గర్వ పడుతున్నాము. మీరు కట్టుకున్న ఇళ్లు అవినీతిమయం అయినప్పుడు, మాకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తమన్నందుకా, మీ కళ్లు మండిపోతున్నాయి? మా వేలు తీసి మా కంటిలోటగి పొడిచే ప్రయత్నాన్ని మానుకోండి. ముఖ్యమంత్రిగారు చేసిన పనిని చూసి అభినందించండి. వాళ్లు కళ్లు ఉండి చూడలేని కబోదులు.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు అందరూ సభ నుండి బయటకు వెళ్లిపోయారు.)

MADAM DEPUTY SPEAKER: The House is adjourned to meet again tomorrow the 20th day of November, 2014.

(The House then adjourned at 1.35pm to meet again on 20th day of November, 2014.)

* * *

*Expunged as ordered by the chair.

“Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”